జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 30 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 234 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:01 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

### కేబినెట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం

హైదరాబాద్,అక్టోబర్29(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై మిగతా 2లో..

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

హైదరాబాద్,అక్టోబర్29(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే మిగతా 2లో..



# కుండపోత వర్షాలు

- తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత
- వరంగల్- ఖమ్మం రహదారిపై భారీగా వరదనీరు
- శ్రీశైలం రహదారిలో కోతకు గురైన రోడ్డు
- ఘాట్‌రోడ్డులో విరిగిపడ్డ భారీ కొండచరియలు
- డోర్నకల్‌లో పట్టాలపై భారీ నిలిచిన నీరు
- పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం
- హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక
- మూసీనదికి వరదపోటు: నీటి విడుదల

వరంగల్,అక్టోబర్29(ప్రజాజ్యోతి): మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్–ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి మిగతా 2లో..

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

- సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు
- విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలి
- పాముకాటు మందుతో పాటు ఔషధాలు సిద్దంగా ఉంచాలి
- కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేశ్ ఆదేశాలు



అమరావతి,అక్టోబర్29(ప్రజాజ్యోతి): మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోం మంత్రి మిగతా 2లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి

### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్29(ప్రజాజ్యోతి): మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడెం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు మిగతా 12లో..

## తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

### ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్29(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు మిగతా 12లో..

# అజారుద్దీన్‌కు మంత్రి పదవి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ
- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ



**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది.**

హైదరాబాద్,అక్టోబర్29(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.ఈ మేరకు రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మిగతా 12లో..





# మరో 51మంది మావోల లొంగుబాటు

రాయ్‌పూర్,అక్టోబర్29(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఏ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్ఓఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్పి తెలిపారు. మిగతా 2లో..

## స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

- మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు
- ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు



న్యూఢిల్లీ,అక్టోబర్29(ప్రజాజ్యోతి): భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబోతోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా మిగతా 12లో..



## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

### రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగి సింగ్

న్యూఢిల్లీ,అక్టోబర్29(ప్రజాజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో మిగతా 12లో..

# సీఎం, పీఎం సీటు ఖాళీగా లేదు

## తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

### బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



పట్నా,అక్టోబర్29(ప్రజాజ్యోతి): బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మిగతా 12లో..

## బట్టల షోరూమ్‌లో అగ్నిప్రమాదం

### కాలిబూడిదయిన సరుకు

కరీంనగర్, అక్టోబర్29(ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మిగతా 12లో..

## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లు

హైదరాబాద్, అక్టోబర్29(ప్రజాజ్యోతి): తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్టాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద మిగతా 12లో..

# నవీన్ యాదవ్ బెదరింపులు సహించేది లేదు

## బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ హెచ్చరిక




హైదరాబాద్,అక్టోబర్29(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బెదిరింపు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. నవీన్ యాదవ్ గల్లీ కూడా దాటనియ్యను అంటున్నాడు.. జూబ్లీహిల్స్ నీ అయ్యా జాగీరా? అని నవీన్ యాదవ్‌ను ఆర్ఎస్పీ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. నేను తలచుకుంటే జూబ్లీహిల్స్ దాటనియ్యను మిగతా 12లో..

# సంపాదకీయం

## ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్‌ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్‌ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్‌ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్చు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్‌ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

# కుండపోత వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా క్లలెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు





వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు. 'మొంథా' తుపాను వాయుగుండంగా బలహీనపడింది. గడచిన 6 గంటలుగా ఇది 12 కి.మీ వేగంతో కదులుతోంది. తెలంగాణ భూభాగంపై దీని ప్రభావం కొనసాగుతోంది. భద్రాచలానికి 50 కి.మీ, ఖమ్మం జిల్లాకు 110 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృత మైంది. ఒడిశాలోని మల్కన్ గిరికి 130 కి.మీ దూరంలో ఉంది. ఉత్తర వాయవ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడనుంది. దీని కారణంగా రాగల 12 గంటల్లో తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గఢ్‌లో భారీ వర్షాలు పడను న్నాయి. తెలంగాణలో ఒకట్రెండు ప్రాంతాలకు ఆకస్మిక వరద హెచ్చరికలను విశాఖ వాతావరణ కేంద్రం జారీ చేసింది. పలు ప్రాంతాల్లో 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ఉప్పునుంతల మండలం లతిపూర్ సమీపంలో డిండి జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. దీంతో జాతీయ రహదారి కోతకు గురి కావడంతో బుధవారం సాయంత్రం నుంచి అధికారులు రాకపోకలను నిలిపేశారు. శ్రీశైలం నుంచి హైదరాబాద్ వెళ్లాల్సిన వాహనాలను అచ్చంపేట మండలంలోని హాజీపూర్ నుంచి వంగూరు మండలం చింతపల్లి కొండారెడ్డిపల్లి మీదుగా మళ్లించారు. కోతకు గురైన జాతీయ రహదారిని నాగర్ కర్నూల్ ఎస్పీ పరిశీలించారు. దీనిపై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థకు అధికారులు సమాచారం అందించారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండ పోత వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా భారీ వర్షాలకు శ్రీశైలం ఘాట్‌రోడ్డులో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. తుఫాను ప్రభావంతో శ్రీశైలంలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. ఈ వర్షానికి డ్యామ్ ఘాట్ రోడ్డుపై భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ భారీగా నిలిచిపోం ఐంది. అప్రమత్తమైన పోలీసులు జేసీబీ సాయంతో రోడ్డుపై పడిన బండరాళ్లను తొలగిస్తున్నారు. మరోవైపు లింగాలగట్టు చెక్ పోస్ట్ వద్ద వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షానికి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రైలు పట్టాలపైకి వరద నీరు చేరింది. డోర్నకల్ స్టేషన్‌లో వరద నీరు పట్టాలను ముంచెత్తింది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, మహబూబాబాద్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లను భద్రతా కారణాలరీత్యా రైల్వే అధికారులు నిలిపివేశారు. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది., ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమ్జగ్గ÷న్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 1553138కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు ఏడు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి దిగువకు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు 3, 4, 5, 6, 8, 10, 12 క్రస్ట్ గేట్లను 4 అడుగుల మేర ఎత్తినట్లు అధికారులు తెలిపారు. గేట్లను ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జూలూరు- రుద్రవెల్లిలో లెవల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పోచంపల్లి- బీబీనగర్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు బీబీనగర్, భువనగిరికి వెళ్లేందుకు పెద్ద రావులపల్లి నుండి చుట్టూ తిరిగి వెళుతున్నారు. మూసీ ఉధృతితో అధికారులు ఇరు వైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. అధికారులు పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూసీ పరివాహక ప్రాంతాల్లో సంచరించవద్దని మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి సూచించారు.

## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం





పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ధి పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

మొదటిపేజీ తరువాయి..

నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న



ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

## మరో 51మంది మావోల లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి..

2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.



## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్చలు

మొదటిపేజీ తరువాయి..

వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు. వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను



తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశిరచారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశర చేశారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



జైపూర్: అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) రక్త దానం చేయడం ప్రాణ దానంతో సమానం అని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ అన్నారు,అమరవీరుల త్యాగాలకు నివాళిగా జైపూర్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో ఇందారంలోని ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరం. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి అంబర్ కిషోర్ ఝా హాజరయ్యారు,మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., తో కలిసి ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు, యువత సహకరించినప్పుడు పోలీస్ వారి ఉత్సాహం, విశ్వాసం రెట్టింపు అవుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మారుమూల ప్రాంతంలను పోలీస్ వారు సందర్శించడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం ఒక పోలీస్ శాఖ తోనే సాధ్యం అవుతుంది అన్నారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని దేశ రాష్ట్ర అభివృద్ధిలో, సామాజిక సామరస్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంఘవిద్రోక శక్తులు దేశంపై గాని రాష్ట్రంపైగా దాడీలకు పాల్పడినప్పుడు ఐక్యమత్యంగా ఉండి రక్షించుకోగలం అన్నారు. రాష్ట్ర, దేశ రక్షణ కోసం పోలీస్, ఇతర సెంట్రల్ అర్మ్డ్ ఫోర్స్ లలో ఉద్యోగాలను సాధించి రాష్ట్ర దేశ రక్షణ కొరకు దోహదపడటం, సహకరించడం చేయాలనీ కోరారు. రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్,ఏసీపీ ఆర్. ప్రకాష్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, చెన్నూర్ ఇన్స్పెక్టర్ దేవేందర్, రూరల్ సీఐ బన్సీలాల్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె నరేష్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్, లక్ష్మి ప్రసన్న, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి కళాశాలల ఎస్ఎఫ్ఐ బందుకు డివైఎఫ్ఐ మద్దతు

– డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్

– పెండింగ్‌లో ఉన్న 1200 ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి







వాంకిడి,అక్టోబర్ 29(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్లో ఉంది దీనిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్త కళాశాలల బందుకు డివైఎఫ్ఐ మద్దతు ఇస్తుందని అన్నారు కొమురం భీం జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు బందు పాటించాలని వారు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ డిగ్రీ విద్యార్థులు మరియు పీజీ ఇంజనీరింగ్ విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉండటం తోని పేద విద్యార్థుల్లో పై చదువులు చదవలేక పోతున్నారని అన్నారు ఫీజుల ద్వారానే పేద విద్యార్థులు విద్యాని అభ్యసిస్తున్నారని అలాంటి పేద విద్యార్థులకు నేడు పెండింగ్లో ఉన్న ఫీజు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు దాదాపు 1200 కోట్లు పెండింగ్లో ఉ ందని అన్నారు దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు కళాశాలల యజమానం ప్రభుత్వానికి పలుసార్లు సమాచారం ఇచ్చిన విడుదల చేయకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్ కోసం యజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు గత పాలకులు మరియు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఇది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు ఫీజులు విడుదల కాక పేద విద్యార్థులు విద్యాకు దూరమవుతున్నారని వారు అన్నారు రేపు జరగబోయే కళాశాల బందుకు డివైఎఫ్ఐ మద్దతిస్తూ బందులో పాల్గొంటామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిండు గర్భిణీ హత్యకు గురైన తలండి శ్రావణి కుటుంబాన్ని పరామర్శించిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు





చింతలమానేపల్లి: అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి): కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని,గెర్రె గ్రామంలో ఇటీవల హత్యకు గురైన నిండు గర్భిణి తలండి శ్రావణి కుటుంబాన్నిసిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయిహరీష్ బాబు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిందితులకు కఠినమైన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు కోసం సిఫారసు చేస్తామని, బాధిత కుటుంబానికి, ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారం విషయంలో ఉదారంగా వ్యవహరిస్తామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉ ద్యోగం కల్పిస్తామని, హామీ ఇస్తు భరోసా కల్పించారు. 21వ శతాబ్దంలో కూడా కులాల కట్టుబాట్లతో ఒకరినొకరు చంపుకోవడం దారుణమని అన్నారు.తలండి శ్రావణి కుటుంబ సభ్యులకు, గ్రామస్తులు అందరూ అండగా నిలవడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మునావర్ షరీఫ్, ఎస్ఐ విక్రమ్, ఆర్ఐ నాగభూషణ్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, మండల అధ్యక్షులు దామోదర్, ఎంఎల్ హెచ్ పి, అంగన్వాడి టీచర్, ఆయా, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి నియామక పత్రాలు అందవేత





మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లా ఇన్చార్జి లుగా నియమితులైన దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు లకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియామక పత్రాలను బి.ఎస్.పి తెలంగాణ చీఫ్ ఇబ్రామ్ శేఖర్ బుధవారం అందజేశారు .ఈ సందర్భంగా వారికి బిఎస్పి జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ నిషాని రామచంద్రం, మరొక కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు, రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్ , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా ఇన్చార్జులుగా నియామకమైన దాగం శ్రీనివాస్ నాగుల కిరణ్ బాబు జిల్లా నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు.

## టిఆర్పి పార్టీని మంచిర్యాల జిల్లా 3 నియోజకవర్గాలలో అధికారంలోకి తీసుకురావాలి

– మంచిర్యాల జిల్లా స్థాయి ముఖ్య సమావేశంలో కార్యచరణ




మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని మంచిర్యాల జిల్లాలోని 3 నియోజకవర్గాలలో అధికారంలోకి తీసుకురావాలని నాయకులు కోరారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా స్థాయి ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు .ఈ మంచిర్యాల జిల్లా స్థాయి ముఖ్య సమావేశంలో కార్యచరణ రూపొందించారు .అలాగే పార్టీ జిల్లా స్థాయి ముఖ్య సమావేశంలో మంచిర్యాల జిల్లాలో కార్యాలయం ఏర్పాటు గురించి, మండల కేంద్రాల్లో గ్రామ కేంద్రంలో పార్టీ జెండా గద్దెలను నిర్మించడం,తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. త్వరలో మండలాల్లో గ్రామాల్లో పర్యటించి తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మహేశ్ వర్మ , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ లతీఫ్, జిల్లా మహిళా నాయకులు పుట్ట లావణ్య, జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యకు దీపక్, శ్రీపతి సాయికుమార్, పడాల శివతేజ, బండారి చిరంజీవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం కుదుటపడి ప్రజల్లోకి రావాలని పాద యాత్ర




మంచిర్యాల /నస్పూర్ .29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం కుదుటపడి ప్రజల్లోకి రావాలని మనసారా కోరుకుంటూ పాద యాత్రను ప్రారంభించారు . నస్పూర్ పట్టణంలోని హనుమాన్ ఆలయం వద్ద నుంఛి గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం వరకు పాద యాత్రను సింగిల్ విండో డైరెక్టర్ దర్నీ మధు, మాజీ యూత్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ళ సంపత్ రెడ్డి ల తో కలిసి హనుమాన్ టెంపుల్ లో పూజ చేసి మాజీ ఎంపీటీసీ సభ్యులు భూపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మమత రవీందర్, మారు మల్లయ్య, రావి కిషన్, చిందం మల్లేష్, కొంద్ర లింగయ్య, వెంగళ సాగర్ లు బుధవారం పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గ ప్రియతమ నాయకు లు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నందున వారు త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యవంతులుగా తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెడతారని ఆకాంక్షిస్తూ ఆ దేవుని ప్రార్థిస్తూ గూడెం సత్యనారాయణ స్వామికి మొక్కుకున్నామని అందులో భాగంగా పాదయాత్ర ద్వారా బయలుదేరినట్లు తెలిపారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రేమ్ సాగర్ రావు పేరు మీద ప్రత్యేక అర్చన పూజా కార్యక్రమాలు చేపట్టి అనంతరం పాదయాత్ర ప్రారంభించారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే “అమ్మకు అక్షరమాల”ను విజయవంతం చేయాలి

– జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్



మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి): నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే “అమ్మకు అక్షరమాల”ను మంచిర్యాల జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ కోరారు .”అమ్మకు అక్షరమాల” కార్యక్రమం 2025-26 అమలుకు సంబంధించి జిల్లాలోని ఇతర శాఖలతో సమన్వయ సమావేశం జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ అధ్యక్షతన బుధవారం వయోజన విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది . ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పురుషోత్తం మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 31 వేల 435 నిరక్షరాస్యులని వారికి చదువు నేర్పించుటకు 3 వేల 13 మంది వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉ ల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి , ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓ.బి లకు అలాగే విఓఏ లకు నేటి (30 వ తేది ) నుంఛి రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సి ఆర్పి లచే శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని , శిక్షణ కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి , డిప్యూటీ ఎస్ ఓ . హనుమంత రెడ్డి , జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి , డిఆర్డిఎ ఆఫీస్ డి .పి .ఎం. రామచందర్ , సర్ప్ నుంఛి వచ్చిన సిఆర్పి లు తిరుమల , అమీనా డిఆర్పి సుమన్ లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పోస్టులకు దరఖాస్తు చేసుకోగలరు

– మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత

మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత బుధవారం ఒక ప్రకటన్ లో తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు బి4, బి ఏ ఎం ఎస్ -1, బి హెచ్ ఎం ఎస్ -2, యునాని -1 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని కావున అర్హులైన అభ్యర్థులు ఈనెల 30 నుంచి నవంబర్ 3 వరకు పని దినములలో ఉదయం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, ఐడిఓసి, నస్పూర్,మంచిర్యాలలో అందజేయాలన్నారు . పూర్తి వివరాలకు సంబంధిత వెబ్సైట్ https://mancherial telangana. gov. in లో సందర్శించాలని సూచించారు.

## పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్ పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 29 ,( ప్రజాజ్యోతి ). జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, పనుల్లో నాణ్యతకు లోటు లేకుండా ఉండాలని ఆదేశించారు. అలాగే, వరద నివారణ పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ప్రాజెక్ట్ పై పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ఈ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ శాఖల మధ్య సమన్వయం సాధించి అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ చందు జాదవ్, ఈఈ ఇరిగేషన్ అనిల్, డిఈ పిఆర్ తుకారాం తదితర అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా వరి కొనుగోలు

కలెక్టర్ అభిలాష అభినవ్







నిర్మల్ జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 29 ,( ప్రజాజ్యోతి ). జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం లోకేశ్వరం మండలంలోని హవర్గా గ్రామంలో పీఏసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, టార్పాలిన్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కేంద్రంలో నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. టెంట్, త్రాగునీటి వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు, వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి, పంట రుసుము సకాలంలో రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పిస్తోందని, రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. ధాన్యాన్ని శు భ్రపరిచి, తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, టోల్ ఫ్రీ నంబర్ 9182958858 ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డి సి ఓ నర్సయ్య, జిల్లా పౌర సరఫరా అధికారి రాజేందర్, పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, తహసీల్దార్ భోజన్న, ఎం పి డి ఓ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవిత విద్యాలయం స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

– గద్వాల జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకి వినపత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 29:** బెడ్ రూమ్,కిచెన్ ఆల్ ఉన్న ఇంటికి స్కూల్ పర్మిషన్ ఇంటిలో 140 మంది విద్యార్థులు గురుకుల కోచింగ్ మరియు హాస్టల్ విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ.. అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీ భవిత విద్యాలయం స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యార్థులకు మౌలిక కావాల్సిన వసతులు అనగా ఆటస్థలం,ఆట వస్తువులు,లైబ్రరీ, బాత్రూం,ఫైర్ సేఫ్టీ,ల్యాబ్ ప్రయోగశాల ఇలా మొదలగు వసతులు ఏమి లేవు అన్నారు. గురుకులం కోచింగ్ పేరిట రెసిడెన్షియల్ పర్మిషన్ లేకుండా హాస్టల్ నిర్వహిస్తూ వేలకు వేల ఫీజులు దండుకుంటూ సీటు వచ్చినక్క అదనంగా మరొక 10,000వేల రూపాయలు ఇవ్వాలంటూ తల్లిదండ్రులను నుండి వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యం.శ్రీ భవిత విద్యాలయం స్కూల్ యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య, జమ్మిచేడు కార్తీక్, జగ్గిరెడ్డిపల్లి భీమేష్, ఉప్పేర్ సాయి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

– జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు ఏ కాంత్ కుమార్



**దామరగిద్ద అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** మత్స్యకారుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు ఏ కాంత్ కుమార్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం దామరగిద్ద మండలంలోని కొత్త చెరువు నాగమ్మ చెరువు ఎలుక చెరువులో మొత్తం 1,60,000 చేప పిల్లలను వదిలారు. మండలంలోని ఆయా గ్రామల చెరువులకు ఆశన్ పల్లి చెరువుకు -48,000 చాకలివాని పల్లి చెరువుకు - 36,000 మాల్ రెడ్డి పల్లి చెరువుకు -67,500 పిడ్డెంపల్లి చెరువుకు -30,000 చొప్పున చేప పిల్లలను వదిలారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరఫ్ నాగరాజ్ దామరగిద్ద ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈఢ్దప్ప ఎంపీడీవో సాయిలక్ష్మి తహశీల్దార్ తిరుపతయ్య మండల ముదిరాజ్ సంఘం నాయకులు హనుమంతు వడ్ల నర్సిములు నీల్లి వెంకట్రాములు పోలీస్ వెంకటప్ప ఉద్దరి నర్సిములు చాపలి శీను గడ్డమిది నారాయణ రేనివట్ల వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## వివాహ ప్రధానము కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి



**అడ్డాకుల. అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి )** అడ్డాకులహో మండల కేంద్రానికి చెందిన ఉప్పరి వేముల రామచంద్రయ్య, సుజాత దంపతుల కూతురుహరీష వివాహ ప్రధానము కార్యక్రమంలో బుధవారం అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, ఖాజాగోరి, బొడ్డు రమేష్, కోటాల రాజేందర్,హో ఎలుసరి శ్రీనివాసులు, జహంగీర్ గోరి, కృష్ణయ్య యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, వాకిటి నరేష్ పాల్గొన్నారు.

## మొంథా"తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడ్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్29:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో వివిధ గ్రామాలలో మొంథా తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మహేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గాలి, వర్షాల కారణంగా ఇంటి నుండి బయటకు రావద్దని,కరెంటు స్తంభాలు,చెట్ల కింద నిలబడకూడదని సూచించారు. నీటి సరఫరాకు అంతరాయం కలగవచ్చని,కాచి చల్లార్చిన నీటినే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మద్దూరు మండల వివిధ గ్రామాలలో పాతబడిన ఇళ్లలో ఎవరైనా ఉన్నట్లయితే వేరొకచోట నివాసముండాలన్నారు. అత్యవసర సాయం కోసం గ్రామ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువస్తే తమ వంతుగా సహకరిస్తారన్నారు.

## జిల్లాలో భారీ కుంభవృష్టి

– వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 29( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్‌కర్నూల్ జిల్లాలో రానున్న రోజుల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యంలో, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం కురుస్తున్న వర్షాల కారణంగా రాబోయే రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ తన ఛాంబర్ నుండి అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం లతో కలిసి నీటిపారుదల, పంచాయతీరాజ్, డిఇఓ, విద్యుత్, వైద్య ఆరోగ్య, మున్సిపల్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, పోలీస్, ఫైర్, వ్యవసాయ శాఖల అధికారులు, ఆర్డీవోలు, తాహసిల్దారు, ఎంపీడీవో లతో తుఫాన్ వల్ల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు మో %శీ%థా తుఫాన్ నేపథ్యంలో కురుస్తున్న భారీ వర్షాలు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు వాగులు వంకలు పారుతున్న వద్ద ప్రజలు సంచరించకుండా జాగ్రత్తలు వహించాలని.. ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంబడే స్పందించి ప్రాణా హాని కలుగకుండా కాపాడే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కెనాల్స్ వద్ద మత్స్యకారులు కృష్ణానదిలో అలవివలలు వెయ్యడానికి వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– పెంట్లవెల్లి ఎస్సై రామన్ గౌడ్

**కొల్లాపూర్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండలలో ఉన్న గ్రామాలకు మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామన్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి. రాబోయే రెండు మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం సముద్రతీరములో ఉన్న ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా అటవీ ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెంట్లవెల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని కొంతమంది తెలిసి తెలవక విద్యుత్ వైర్లు స్తంభాల కింద శిథిలావస్థలో ఉన్న మట్టిమిత్తులు పూరి గుడిసెల్లో నివాసం ఉండకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఇందుకోసం గ్రామాలలో రాజకీయ నాయకులు ప్రజలను చైతన్యం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలిసి తెలవక ఈ వర్షాలకు ప్రజలు ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారని అవసరం ఉంటే తప్ప బయటకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలోని కొల్లాపూర్ నియోజక వర్గంలోని గ్రామాలలో సముద్ర తీరమున ఉన్న గ్రామలు మల్లేశ్వరం మంచాలకట్ట జటప్రోలు గ్రామాల ప్రజలు సముద్రానికి దగ్గరలో ఉన్న గ్రామాలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు.ఈ ప్రాంతం సముద్ర తీరా ప్రాంతానికి సమీపంలో ఉండడం వల్ల భారీ వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.సముద్ర ప్రాంతానికి సమీపంలో ఉండడం వల్ల వర్షం ప్రమాదం ఉంటుందని అందుకే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఈ భారీ వర్షాలకు వాహనాలపైన వెళ్లకుండా వాగులు వంకలు, చెరువులు కుంటలు దాటకుండా. ప్రయాణం చేయాలని అవసరం ఉంటే తప్ప బయటకి రావద్దని కూడా ఆయన సూచించారు. పొంగి పొర్లుతున్న వాగులు వంకల వల్ల ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందని అన్నారు. అనేక చోట్ల రోడ్డు దాటకుండా వర్షపు నీరు వేగంగా ప్రవహిస్తుందని వ్యవసాయ పొలాలలో రైతులు కూడా ఈ వర్షాలకు వెళ్లకుండా పిడుగుపాటు విష సర్పాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ సూచనలను సలహాలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రెక్కాడితే గాని డొక్కాడనీ పేద ప్రజలను ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో ఆదుకోవాలని ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకుని మానవత్వం చాటుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విత్తన పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా కంపెనీలు సహకరించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్






**గద్వాల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):** విత్తన పత్తి పంటకు ధరలు,చెల్లింపు విషయంలో కంపెనీలు ఒప్పందం చేసుకున్న ప్రకారం వ్యవహరించి,రైతులకు ఇబ్బందులు లేకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలో విత్తన పత్తి సాగు చేస్తున్న రైతులకు ఆయా కంపెనీల పెండింగ్ చెల్లింపులు,ఒప్పందం విషయంలో ఉన్న సమస్యలపై కంపెనీలు,సీడ్ ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ ఏడాది జిల్లాలో సుమారు 46 వేల ఎకరాల్లో 36,430 మంది రైతులు విత్తన పత్తి సాగు చేసినట్లు చెప్పారు.వీరికి దాదాపు రూ.261 కోట్ల బకాయిలు ఉన్నందున సాధ్యమైనంత తొందరగా చెల్లించేలా కంపెనీల ప్రతినిధులు తమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు.విత్తనపత్తి సాగు విషయంలో 2025 – 26 సంవత్సరానికి ఇంకా ఒప్పందం చేసుకోని కంపెనీలు నవంబర్ 10 లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.గత 30 ఏళ్లుగా విత్తన పత్తి పంటకు ప్రఖ్యాతిగాంచిన జోగులాంబ గద్వాల జిల్లాలో కొంతకాలంగా ఒప్పందం,చెల్లింపుల విషయంలో సమస్యలు వస్తుండడం సరికాదన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి కంపెనీలు సహకరించకుంటే వారి లైసెన్స్ రద్దు చేసేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా పలువురు ఆర్గనైజర్లు వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.చెల్లింపులు,ఒప్పందం విషయంలో ఉన్న సమస్యలను ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.కొన్ని కంపెనీలు ఏళ్ల తరబడిగా బకాయిలు చెల్లించడం లేదని,ఫలితంగా చిన్న ఆర్గనైజర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు.నాలుగైదు కంపెనీలు చేసుకున్న ఒప్పందం కంటే తక్కువ ధరలు చెల్లిస్తున్నాయని,సకాలంలో చెల్లింపులు చేయడం లేదని విమర్శించారు. అనంతరం ఆయా కంపెనీల వారీగా గత సీజన్లో ఉన్న బకాయిలు,సాగు చేసిన విస్తీర్ణం వివరాలు,ఒప్పందం చేసుకోవడంలో ఉన్న సమస్యల గురించి క్షుణ్ణంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, ఏడిఏ సంగీతలక్ష్మి,సీడ్ ఆర్గనైజర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి,వివిధ కంపెనీల ప్రతినిధులు,సీడ్ ఆర్గనైజర్లు,పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతును ముంచిన వర్షం

- పొలాల్లో నిలిచిపోయిన నీరు – ఉల్లి రైతుల కంట కన్నీరు
- ఉల్లి, మొక్కజొన్న పంట నష్ట తీవ్రతను పరిశీలించిన అధికారులు
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్
- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి
- మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మురళీధర్
- మండల ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ
- వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి సుభాన్ పాషా





**చిన్నంబావి మండలం అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి అధిక వర్షాలు, తెగుళ్ల బారిన పడి దెబ్బతిన్న ఉల్లిగడ్డ, మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. రైతులు దెబ్బతిన్న పంటలను చూపిస్తూ ఈ సంవత్సరం మొదటి నుండి వర్షాల కారణంగా ఉల్లిగడ్డ, మొక్కజొన్న పంటలు 60% దెబ్బతినగా ఇప్పుడు వున్న 40% పంటలు కూడా కోతకు వచ్చిన గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉల్లిగడ్డ పంటలో వేరు వ్యవస్థ భాగంలో కుళ్లిపోయిందని అలాగే మొక్కజొన్న పంటలు కూడా దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది అన్నారు. ఎకరం ఉల్లిపంటకు 75 వేల నుండి లక్షకు పైగా ఖర్చు చేసిన రైతులకు ఏమి మిగలట్లేదంటూ అధికారులకు తెలియజేశారు. ఎంతో కొంత వచ్చిన పంటని మార్కెట్ కు తీసుకెళ్లిన మార్కెట్ ధరలు క్వింటాలు ఉల్లిగడ్డ 300 నుండి 600 వరకు పలుకుతుంది. కాబట్టి మార్కెట్ కు తీసుకెళ్లిన ట్రాన్స్పోర్ట్ ఖర్చు కూడా సరిపోవట్లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ చొరవ తీసుకొని చిన్నంబావి మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం కనీసం ఎకరకు 50,000/- రూ.లు ఇప్పించాలని అధికారులను రైతులు కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పంట నష్ట తీవ్రత 33 % శాతం కంటే ఎక్కువగా ఉన్న పంటలను స్థానిక అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి రిపోర్ట్ ఇవ్వాలని వారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. రిపోర్ట్ వచ్చిన వెంటనే వారు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రైతులుకు తెలియజేశారు. అలాగే రైతు మాట్లాడుతూ గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షం కారణంగా ఉల్లి రైతులు కష్టాల్లో పడ్డారు. పంట చేతికి అందే సమయంలో వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తుండటంతో ఉల్లి పంటకు మజ్జిగ తెలుగు సోకి పంట నేలకు వాలిపోయింది. దీంతో ఉల్లి గడ్డ కుళ్లి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్ ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఏవో మురళీధర్, మండల ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి. సుభహాన్ పాషా, హెచ్ఈఓ శిరీష, కొప్పునూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలారి వెంకటేశ్వర్లు, దేగ ప్రసాద్, గ్రామ రైతులు, యువకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రియాంక మరణంపై పోలీసుల నిర్లక్ష్య వైఖరి వీడాలి

– మిగితా నిందితులను వెంటనే రిమాండ్‌కు పంపాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 29:** గద్వాల జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల నాయకులు పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ.. గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో ఖమ్మం జిల్లా కు చెందిన ఈ నెల మూడవ తారీఖున ప్రియాంక మరణం పైన అనేక అనుమానాలు ఉన్నయి అని వాటి పైన దర్యాప్తు జరిపి నిందితులు ను వెంటనే రిమాండ్ చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కోలేటి ప్రియాంక చనిపోయి ఇప్పటికి నెల రోజులు అవుతున్న నిందితులని ఇంకా అరెస్ట్ చెయ్యకపోవడం చాలా అన్యాయం అని అన్నారు. ప్రియాంక మరణానికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి నిందుతులను జైలుకు పంపి ప్రియాంక తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పోలీస్ లు మొండి వైఖరి వీడి నిందుతులను వెంటనే అరెస్టు చేయాలి ఒకవేళ అరెస్ట్ చెయ్యకపోతే జిల్లా వ్యాప్తంగా ధర్నాలు రాస్తారాకోలు చెప్పడతామని హెచ్చరించారు.

## కంట్రోల్ రూంను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**మహబూబ్ నగర్ అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ బుధ వారం భారీ వర్షాల కారణంగా ఐడిఓసి (జిల్లా కలెక్టర్ కార్యాలయం) లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను తనిఖీ చేయడం తోపాటు తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షల కారణం గా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గల కంట్రోల్ రూమ్ తనిఖీ చేయడం జరిగింది అలాగే మూసాపేట్ మండలం నుంచి తహసీల్దార్ లతో వీసీ తీసుకున్నారు ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చెరువులు, కాలువలను పరిశీలించాలని మరియు నీరు రోడ్డు పై ప్రవహిస్తున్నపుడు రోడ్డు ను ఇరు వైపుల ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీ గాని బారికేడ్ లు గాని ఉంచి అటు వైపు ఎవరు వెళ్లకుండా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా ప్రజలకు అందుబాటులో 24/7 కంట్రోల్ రూమ్ సేవలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ 29 అక్టోబర్ (ప్రజాజ్యోతి):**
భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజలకు అత్యవసర సేవల నిమిత్తం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంట్రోల్ రూమ్ ద్వారా సేవలను 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 7981975495 ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దని సూచించారు. వరదల కారణంగా అత్యవసర సేవల నిమిత్తం అందుబాటులో తీసుకువచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని ప్రజలను కోరారు.

## మొంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**హనుమకొండ 29 అక్టోబర్ (ప్రజాజ్యోతి)**



"మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు.. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు.తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తీవ్ర తుఫాన్ దృష్ట్యా హసన్‌పర్తి మండల ప్రజలు అప్రమత్తతతో ఉండండి

### హసన్‌పర్తి సీఐ చేరాలు

**హసన్‌పర్తి, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ సీఐ చేరాలు ప్రజలకు అప్రమత్తత సూచనలు జారీ చేశారు.



ఇటీవల ఏర్పడిన మొంథా తుపాన్ ప్రభావం కారణంగా వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు, రైతులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సీఐ చేరలు మాట్లాడుతూ.. "ఇప్పటికే చెరువులు, కుంటలు నిండుకుండాలా నీటితో నిండిపోయాయి. ఎప్పటికప్పుడు వాగులు పొంగే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో చెరువులు, వాగులు దాటే ప్రయత్నం చేయకూడదు. వాగు దాటే ధైర్యం చేస్తే ప్రమాదాలు తప్పవు. రోడ్లపై ప్రయాణించే వారు గుంతలు, నీటి మడుగులు గమనించి జాగ్రత్తగా వెళ్లాలి" అని హెచ్చరించారు.అదనంగా, అత్యవసర పరిస్థితులు మినహా ఎవరూ బయటకు రావద్దని సూచించారు. ప్రజల ప్రాణ భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. "మీ రక్షణ మా బాధ్యత. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా వెంటనే డయల్ 100కి కాల్ చేయండి, పోలీసులు వెంటనే స్పందిస్తారు" అని సీఐ చేరలు పేర్కొన్నారు.పోలీస్ శాఖ ప్రజల భద్రతకోసం నిరంతరం పనిచేస్తుందని, గ్రామస్థులు పోలీసుల సూచనలను పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష

**హనుమకొండ 29 అక్టోబర్ (ప్రజాజ్యోతి)**
హనుమకొండ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో వరద పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని వర్ష ప్రభావం స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్ష ప్రభావం, పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎడతెరిపి లేకుండా మరిన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవును ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

## నల్లబెల్లి పీహెచ్‌సీని సందర్శించిన డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు



**నల్లబెల్లి/ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):**
జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ బి. సాంబశివ రావు నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) బుధవారం సందర్శించి సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని మానిటరింగ్ రికార్డులు, ఐఎల్ఆర్ యూనిట్, ఫార్మసీ స్టోర్ తదితర విభాగాలను తనిఖీ చేశారు.భారీ వర్షాల నేపథ్యంలో అధిక ప్రమాదంలో ఉన్న గర్భిణి కేసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అవసరమైతే ట్యాగ్ చేయబడిన సౌకర్యాలైన అప్‌గ్రేడ్ హెల్త్ సెంటర్లు లేదా జిల్లా ఆసుపత్రులకు తరలించే చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.ఈ సందర్భనలో వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ నిఖిల, హెచ్‌వి హెబ్సీబా, హెచ్‌ఏ కిషన్, ఫార్మసిస్ట్ రంగారావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ హత్యనా ..? టీచర్ల హత్యనా..?

### వంగర పివి నరసింహారావు రెసిడెన్షియల్ పాఠశాలలో శ్రీ వర్షిత ఆత్మహత్యపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం

**ఎల్కతుర్తి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):**
భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పీవీ నరసింహారావు రెసిడెన్షియల్ పాఠశాలలో ఇటీవలే ఉరివేసుకొని మృతి చెందిన విద్యార్థిని వర్షిత మరణం చుట్టూ తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నత అధికారుల చేత సమగ్ర విచారణ జరపాలని శ్రీ వర్షిత మరణించిన రోజున డ్యూటీలో ఉన్న ప్రిన్సిపాల్ మరియు టీచర్లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ బుధవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ వర్షిత తండ్రి తిరుపతి డార్మెంటు రూమ్ ను స్వయంగా పరిశీలించి నా కూతురు ఉరివేసుకున్న చోట తాడును కట్టుకునే ఎత్తు నాకే అందడం లేదు ఆమెకి ఎలా సాధ్యమైంది అని నా కూతురును చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని శ్రీ వర్షిత తండ్రి తిరుపతి అన్నటువంటి విషయాన్ని ఉన్న అధికారులు పరిగణంలోకి తీసుకోవాలని తెలిపారు. ఇది సాధారణ ఆత్మహత్య కాదు వర్షిత మరణం వెనక దాగి ఉన్న అఘాయిత్యం ఉందని అన్నారు ఇది ప్రభుత్వ హత్యనా? లేక టీచర్ల చేత జరిగిన అంత్యనా? ప్రజలకు సమాజానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద దుర్ఘటన జరిగిన స్థానిక ప్రజా ప్రతినిధులు పరామర్శించకపోవడం తీవ్రంగా ఖండించారు. శ్రీ వర్షిత కు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మరియు కో ఇన్చార్జి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు చెలుముల రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## డిజిపి కార్యాలయంలో రక్తదాన శిబిరం

### ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):**
మన పోలీసు దళాలతో కలిసి డిజిపి కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో డిజిపి బి. శివదర్ రెడ్డి, అడిషనల్ డీజీపీ ఎల్ అండ్ ఓ %డ% పర్సనల్ మహేష్ ఎం. భగవత్ , ఐజిపి పి అండ్ ఎల్ ఎం. రమేష్, ఐజిపి ఎం జెడ్ బిఐ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు – వీరందరూ స్వయంగా సంఘీభావంగా రక్తదానం చేశారు. పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడానికి మరియు గౌరవించడానికి పోలీసు స్మారక దినోత్సవం సందర్భంగా ఈ శిబిరం నిర్వహించబడింది. వారు మాట్లాడుతూ ప్రతి "చుక్క ముఖ్యం, ప్రతి జీవితం లెక్కించబడుతుంది" కాబట్టి రక్తదానం చేయడంలో మన యువత మరియు పోలీసు సిబ్బందితో నిలబడటం నాకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ వి శ్రీనివాస్ పాల్గొన్నారు.





## శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**భూపాలపల్లి టౌన్ , ప్రజా జ్యోతి, అక్టోబర్ 29:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీ చైతన్య పాఠశాలను నడిపిస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో ఫీజులు కట్టని విద్యార్థులను గంటల తరబడి క్లాస్ రూమ్ ముందు నిలబెట్టుతున్నారని, వారికి ఎటువంటి పరీక్షలకు అనుమతించకుండా విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ క్వాలిఫై టీచర్లు లేకుండా డిగ్రీలు పూర్తయిన వారితో చదువు చెప్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు చదువు చెప్పాలంటే తప్పకుండా ఉపాధ్యాయునికి బిఈడి పూర్తయి ఉండాలని నిబంధన శ్రీ చైతన్య పాఠశాల పాటించడం లేదని అన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలను తనిఖీ చేసి ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది గురి చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుక్స్ యూనిఫామ్ ఇతర పేర్ల మీద అనేక వాసులకు పాల్పడుతున్నారని ఈ దోపిడిని అరికట్టాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులకు ఉందని గుర్తు చేశారు. శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఎండి అలీమ్ పాషా, అజయ్, హైమద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వర్గానికి అండగా ఉండేది సిఐటియునే

### కార్మిక వ్యతిరేక విధానాల పైన సమరశీల పోరాటాలు

**ప్రజా జ్యోతి, జఫర్ గడ్(అక్టోబర్ 29):**
దేశంలో కార్మిక వర్గానికి అండగా ఉండేది సిఐటియునేనని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరాటాలకు కార్మిక వర్గాన్ని సమయత్వం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పేర్కొన్నారు జఫర్గడ్ మండల కేంద్రంలో సిఐటియు మండల 9వ మహాసభ కాట సుధాకర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చి ఈ దేశంలో ఉన్నటువంటి బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కాపాడుతుందని మండి పాట కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేసి కార్మికులకు సామాజిక భద్రత చట్టం తేవాలని డిమాండ్ చేశారు

నవంబర్ 7వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని ఈ జిల్లా మహాసభల్లో అన్ని రంగాలకు చెందిన కార్మికుల సమస్యలపై చర్చించనున్నట్లు వివరించారు సిఐటియు జఫర్గడ్ మండల సమన్వయ కమిటీ కన్వీనర్ గా గుండెబోయిన రాజు మండల కమిటీ సభ్యులుగా కాట సుధాకర్ యాతం సమ్మయ్య నల్లతీగల శ్రీనివాస్ షేక్ మున్వర్ పాషా బైకాని రాజు బంగారు చిరంజీవి సాకి నర్సింగము సిరంశెట్టి రవి అంబటి యాదగిరి వేల్పుల రవి 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.



## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎల్కతుర్తి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా రాత్రి నుండి ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని అనేక గ్రామాల్లో పత్తి వరి మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి శ్రమించి ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన పంట నోటి కాడికి వచ్చే సమయానికి నీటి పాలవుతుంది దేశానికి అన్నం పెట్టే రైతన్న ఈరోజు అన్నమో రామచంద్రా అని ఏడ్చే రోజు వచ్చింది తక్షణ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలను సర్వే చేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఐకెపి సెంటర్లు ఓపెనింగ్ చేశారు కానీ మిల్లులు అలర్ట్ చేయలేదు కాబట్టి మిల్లులు అలర్ట్ చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నాము యాసంగి పంటలకు బోనస్ ఇవ్వలేదు బోనస్ మీద స్పష్టమైన ప్రకటన చేయాలని ఈ సందర్భంగా భాస్కర్ కోరారు.



## హన్మకొండ మహానగరంలో భారీ వర్షం

### సరస్వతీ కాలనీ జలమయం

**హనుమకొండ 29 అక్టోబర్ (ప్రజాజ్యోతి):**
మొంథా తుఫాన్ ప్రభావంతో హన్మకొండ మహానగరంలో బుధవారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నగర జీవనం స్తంభించింది. భద్రకాళి రోడ్ పరిసర ప్రాంతాలు నీట మునిగిపోయాయి. ముఖ్యంగా సరస్వతీ కాలనీలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు చెరువుల మాదిరిగా మారిపోయాయి. మున్సిపల్ సిబ్బంది నీరు తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. అయితే వర్షం కొనసాగుతున్న కారణంగా సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది. స్థానికులు మున్సిపల్ అధికారులను కాలనీలో తక్షణమే డ్రెయినేజ్ శుభ్రపరచి నీటి నిల్వలు తొలగించాలని కోరుతున్నారు.



## మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసిల్దార్ ముప్పు కృష్ణ

**నల్లబెల్లి/ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ సూచించారు. బుధవారం ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ.కరెంట్ స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్‌ఫార్మర్లను తాకకుండా జాగ్రత్త పడాలన్నారు. మ్యాన్‌హోల్స్. డ్రైనేజీల ను గమనించి పక్కన నడవాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగుల దగ్గరకు వెళ్లవద్దని హెచ్చరించారు వ్యవసాయ ఇతర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని. పాత గోడలు పాత ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అదే క్రమంలో ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమైతే తప్ప తప్పని పరిస్థితులలో మాత్రమే బయటకు వెళ్లాలని తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## విద్యుత్ షాక్ తో చిన్నారి మృతి

### ఆర్జీ తండా గ్రామంలో చిన్నారి మృతితో అలుముకున్న విషాదం

**రేగొండ, ప్రజాజ్యోతి అక్టోబర్ 29:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం ఆర్జీ తండా గ్రామంలో ఇంట్లో ఉన్న ఎయిర్ కూలర్ వైరు తగిలి ఓ చిన్నారి మృతి చెందింది.గ్రామానికి చెందిన బానోతు వీరు ప్రియాంకల కూతురు అంజలి (3) ఇంట్లో ఉన్న కూలర్ వైరు ఒకటి కరెంటు బోర్డులో ఒకటి కిందపడి ఉండడంతో ఆడుకుంటూ వెళ్లి ముట్టుకుంది.ఇంట్లో ఎవరు లేకపోవడంతో చిన్నారి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.రేగొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.



## నల్లగొండ నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన పాశం శ్రీనివాస్ రెడ్డి

**నార్కట్ పల్లి, అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రానికి చెందిన నల్లగొండ నాగరాజు, రాంబాబు మాతృమూర్తి సక్కుబాయమ్మ మంగళవారం అకాల మరణం తో మృతిచెందగా ఆమె



పార్థివదేహానికి కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యానాల రామ్ రెడ్డి, జెర్రీ పోతుల భరత్ గౌడ్, వడ్డే గోని నరసింహ, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి గణేష్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మార్వో

**నార్కట్ పల్లి, అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని తొండలవాయి, అమ్మనబోలు గ్రామాలలో బుధవారం



తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు భారీ వర్షాలు పడుతుండడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలనుపరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేశామని, ఈ వర్షం వల్ల అవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. ఆయన వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్( ఆర్ ఐ ) తరుణ్ ఉన్నారు.

## మొంథా తుఫాన్ ఎఫెక్ట్..

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- మరో రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం
- తుఫాన్ తో పాటు చల్లటి ఈదురు గాలులు
- పిల్లలు, వృద్దులు అప్రమత్తంగా ఉండాలి

**నాంపల్లి, అక్టోబర్,29(ప్రజా జ్యోతి):** మొంథా తుఫాన్ ప్రభావంతో నాంపల్లి మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిశాయి. దీంతో



మండలంలోని ముష్టిపల్లి, రాందాస్ తండాలోని శేషీలేటు వాగులు ఎగువ ప్రాంతాల నుంచి ఉగ్రరూపం దాల్చుతూ వస్తున్న వరద తాకిడికి వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ముందస్తుగా నాంపల్లి పోలీసులు అప్రమత్తమై బుధవారం తెల్లవారుజామున అక్కడికి చేరుకొని ప్రయాణికులను వెళ్లనివ్వకుండా ఎక్కడికక్కడ ఆపివేశారు. అధికంగా ప్రవహిస్తుండడంతో వాగులు దాటొద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. శేషీలేటు వాగు పొంగిపోతుండడంతో నాంపల్లి నుంచి చండూర్ కు, ముష్టిపల్లి వాగు ప్రవహిస్తుండడంతో నాంపల్లి నుంచి మల్లేపల్లికి వెళ్ళే రాకపోకల ప్రయాణికుల రవాణా బంద్ అయింది. అలాగే కుంటలు, చెరువులు అలుగు పోస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో పత్తి, వరి పంట పొలాలు మునిగిపోయాయి. వరుస వరదల తాకిడికి పంట చేతికి వచ్చే సమయంలో రాకుండా పోతుందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## సాహితీ రత్న అవార్డు అందుకున్న బచ్చలకూర సురేష్

**మునగాల, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** మునగాల మండలం ఆకుపాముల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల లెక్చరర్ గా పనిచేస్తున్న శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బచ్చలకూర సురేష్ హైదరాబాదులోని చిక్కడపల్లి లో త్యాగరాజ గాన సభలో జరిగిన చిక్కా రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాహితి రత్న అవార్డు%–%2025 ను అందుకున్నారు. గతంలో కూడా సురేష్ ఎన్నో రచనలు చేసి, ఎన్నో పుస్తకాలు రాసి, ఎన్నో కవితలు, పాటలు రాసి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దైవజ్ఞశర్మ (దేవి సరస్వతి ఉపాసకులు) ,శ్రీనివాసరెడ్డి (హైకోర్టు లాయర్), తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# రక్త ధాతలుగా... రక్షకబటులు

### మేము సైతమంటూ ముందుకొచ్చిన యువత
### డిఎస్పీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**మిర్యాలగూడ, అక్టోబర్ 29,( ప్రజాజ్యోతి ):** ఖాకీ గుండెల మాటున కరకు ధనమే



కాదు.. సామాజిక శ్రేయస్సుకు పాటుపడే గుణం ఉందంటూ చాటారు మిర్యాలగూడ పోలీసులు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజారక్షణలో నిరంతరం పనిచేసే పోలీసులు విధి నిర్వహణతో పాటు రక్తదానం చేసి, మరికొందరికి ప్రాణదాతలుగా మారటానికి సిద్ధమయ్యారు. వారి స్పూర్తి కి తాము కూడా సై అంటూ యువకులు తరలివచ్చి రక్తదానం చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు సిబ్బంది పలువురు ఉత్సాహంగా రక్తదానాన్ని




చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎందరో పోలీస్ అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని, ఉద్యోగ బాధ్యతల్లో వారు చూపిన స్ఫూర్తితో ప్రతి పోలీస్ అంకితభావంతో పని చేయాలన్నారు. విధి నిర్వహణతో పాటు సామాజిక సేవ కు కూడా ముందుకు వచ్చిన పోలీసులను, యువకులను అభినందించారు. రక్తదానం చేయటం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమని అన్నారు. రక్తదానంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి,యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, వన్ టౌన్,టూ టౌన్ సిఐలు నాగభూషణరావు, జెట్టి సోమ నరసయ్య, ఎస్సైలు ఏ సైదిరెడ్డి, బి రాంబాబు, ఎం లక్ష్మయ్య, కృష్ణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులు

### అకాల వర్షాలతో ఆవిరైన రైతు ఆశలు
### బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న రైతులు

**మునగాల, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** మునగాల మండల వ్యాప్తంగా మొంథా



తుఫాను ఎఫెక్ట్ స్పష్టంగా కనిపిస్తోంది.రైతులు భూతల్లి నమ్ముకుని లక్షలు పెట్టుబడి పెడితే.. మరల వారి చేతికి రెండింతలుగా అందిస్తుంది అనే ఆశాభావంతో ఉంటారు. మరొక ఆలోచన లేకుండా లక్షల రూపాయలు అప్పు తీసుకొచ్చి పొలానికి పెట్టబడులు పెట్టి రేయింబవళ్లు తేడా లేకుండా పొలంలో చిగురిస్తున్న మొలకులను, పెరుగుతున్న పైరును చూసి రైతులు ఆనందిస్తారు. ఈ ఏడాది భూతల్లి మంచి దిగుబడిని ఇస్తుందని, తమను ఆనందంలో నింపుతుందని రైతులు ఆశతో ఉన్నారు. అయితే తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు వల్ల, ఈదురు గాలుల వల్ల పంట మొత్తం కింద పడిపోవడంతో రైతు కుదేలయ్యాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కళ్ళ ముందు చేతికొచ్చన పంట చేజారిపోవడంతో, పెట్టుబడుల కోసం



చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక మండల రైతులు కన్నీరు మున్నీరవుతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తుఫాను ప్రభావము వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి పంట నష్ట పరిహారాన్ని చెల్లించాలని గ్రామ రైతులు, ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి :**

మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన గోపురెడ్డి వెంకటరెడ్డి అనే రైతు నాలుగు ఎకరాల వరి పంట కురుస్తున్న వర్షానికి కిందపడి నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.

## రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

### తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి
### ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలి
### ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దన్యాకుల శ్రీకాంత్ వర్మ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** 30వ తారీకున జరగబోయే రాష్ట్రవ్యాప్త




విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దన్యాకుల శ్రీకాంత్ వర్మ కోరారు.బుధవారం జిల్లా కేంద్రంలోని 60 అడుగుల రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు,ప్రభుత్వ యూనివర్సిటీలు 30వ తేదీన బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు బకాయిలు చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు.కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.8 వేల కోట్లకు పైగా ఫీజు బకాయిలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ డిమాండ్ మేరకు విడతల వారీగా ఫీజు బకాయిలను చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ముందుగా 300 కోట్లు దసరాకి ఇస్తామని, 300 కోట్లు దీపావళి కి ఇస్తామని,600 కోట్లు నవంబర్ మొదటివారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పి ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల పట్ల వివక్షత చూపుతుందన్నారు. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరైంది కాదని తక్షణమే ఫీజ్ బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.30న జరిగే బందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి విజయవంతం చేయాలనీ వారు కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పులుసు శ్రవణ్, ఆకారపు సాయి, పొగాకు ప్రవీణ్, కడియం భారత్, మహ్మద్ అవేజ్, రాము పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ కు నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు బచ్చలకూర స్వరాజ్యం**

**మునగాల అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ తాకిడికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. బుధవారం నేలమర్రి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంటలపరిశీలించిన అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ నిన్న ఈరోజు కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పత్తి, వరి పంటలను ప్రభుత్వ ఉన్నతాధికారులు పంటలను పరిశీలన చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు రైతులు ఇప్పటికే పత్తి పంటకు వరి పంటకు ఎకరానికి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కోతకాయ దశలో ఉండగా తుఫాన్ తీవ్రత రూపం దాల్చడంతో తీవ్రమైన పంట నష్టాన్ని చవి చూడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇట్టి విషయంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని పంటల నష్టపోయిన నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని రైతులపై అప్పుల భారం పడకుండా చూడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మామిడి గోపయ్య,జడిగల సైదులు, సంజీవ్ తదితరులు పాలుగోన్నారు.

## తాత్కాలిక ప్రహరీ ఏర్పాటు

**మునగాల అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** మునగాల మండలం విజయ రాఘవాపురం పబ్లిక్ పార్క్ పక్కనే ఉన్న పాతకాలం నాటి బావి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వర్షపు నీటితో నిండి ఆ నీరు రోడ్డుపై ఉన్న గుంతలలోకి రావడంతో అటుగా వెళుతున్న వాహనదారులు ఇబ్బంది పడకుండా తాత్కాలిక ప్రహరీని ఏర్పాటు చేసినట్లు మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, దూర ప్రయాణాలు చేయవద్దని జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్,రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు రవీందర్, విజయ రాఘవాపురం పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష,కార్యదర్శిగా ఎలుగూరి గోవిందు మడ్డి అంజిబాబు ఏకగ్రీవంగా ఎన్నిక

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్ లో సోమవారం నాడు జరిగిన కల్లుగీత కార్మిక సంఘం 4వ మహాసభ లో





ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలుగా ఎలుగూరి గోవిందు మడ్డి అంజిబాబు వీరు సంఘం కోసం నిరంతరం పనిచేస్తూ వారికి సమస్యలపై పోరాడుతూ నిరంతరం కృషి చేస్తుంటున్నారు.ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు 52 మంది జిల్లా కమిటీ సభ్యులుతో ఎన్నుకోబడినారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి హక్కులు సాధిస్తామని గీత కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా, పెన్షన్స్, బైకులు, సేఫ్టీమోకులు, భర్త చనిపోయిన వెంటనే భార్యకు పెన్షన్ ఇవ్వాలని నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించాలంటే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నీర ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం సూర్యాపేట కేంద్రంలోని కోర్టుకు ఎదురుగా పెట్టాలని గీత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తమ శక్తి వంచన లేకుండా గీత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మాకు సహకరించిన కల్లుగీత కార్మిక సంఘం,గౌడ గీత కార్మికులకు, నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## జల దిగ్బంధంలో ఉప్పరపల్లి గ్రామం

**చింతపల్లి, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** చింతపల్లి మండలంలోని నిన్నటి నుండి ఎడతెరతులేకుండా కురుస్తున్న వర్షానికి పలు గ్రామాల్లో వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి.ఈ అకాల వర్షాలతో రైతులకంట కన్నీరే మిగిల్చింది. అప్పులుచేసి పంట సాగుచేస్తే ఈ వర్షాలకు చేతికొచ్చిన పత్తి,వరి పంటలు నీటిపాలవడంతో చేసిన అప్పుతో పాటు కొత్త అప్పులు నెత్తిన వేసుకున్నట్లు అయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు,పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.చింతపల్లి మండలంలో ఉన్న 36 గ్రామపంచాయతీల్లో రైతన్నలు తీవ్ర నష్టపోయారు.అయితే రెండు రోజులుగా కురిస్తున్న వర్షాలకు కొన్ని గ్రామాలకు రాకపోకలు పూర్తిగా బంధు కావడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇందులో ఉప్పరపల్లి గ్రామానికి రెండువైపుల ఉధృతంగా ప్రవహించే వాగులు ఉప్పొంగుతుండటంతో గ్రామానికి పూర్తిగా రాకపోకలు బంధు అయ్యాయి.దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెపుతున్నారు.గ్రామానికి ఇరువైపుల సాగుతున్న వాగులు లోలేవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.అయితే ఈ గ్రామానికి 17 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించినట్లు



సమాచారం.త్వరగా బ్రిడ్జి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని ఉప్పరపల్లి గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇక మూడు మండలాలకు కలయికగా ఉన్న రాయినిగుండెం రోడ్డుకు పరిస్థితి మరీ దయనీయంగా మారింది.చింతపల్లి మండల కేంద్రం నుండీ మర్రిగూడ,నాంపల్లి మండలాలకు రాకపోకలకు ప్రధానంగా ఉన్న ఈ రోడ్డుకు వర్కల నుండి కృష్ణరాయినిపల్లి గ్రామం వరకు మూడు వాగులు ఎలాంటి బ్రిడ్జి నిర్మాణాలు లేకపోవడంతో వర్షాలు కురిసిన ప్రతిసారి చింతపల్లి నుండి రాయినిగూడం,లక్ష్మణాపురం, కృష్ణరాయినిపల్లి గ్రామాలకు పూర్తిగా రాకపోకలు బంధు అవుతాయి.ఈ వాగులు ఉప్పొంగే సమయంలో ఈ గ్రామాల విద్యార్థులు పాఠశాలలకు పోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ సమస్య మాత్రం గ్రామస్థులను వెంటాడుతూనే ఉందని పలు గ్రామాల ప్రజలు తెలిపారు.ఇకనైనా ఈ మూడు వాగులపైన లోలేవల్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని రాయినిగూడం,లక్ష్మణాపురం, కృష్ణరాయినిపల్లి గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రక్తదాన శిబిరం నిర్వహించిన పోలీస్ కమిషనర్






**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 29 (ప్రజా జ్యోతి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా (పోలీస్ ఫ్లాగ్ డే) బుధవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు "రక్తదాన శిఖిరం"కార్యాక్రమం నిర్వహించగా ముఖ్య అతిధులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుందని, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని ప్రతీ ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమ వంతు సహాయముగా రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక కార్యక్రమం అని ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. మీరు ఒకరి ప్రాణం కాపాడినవారు అవుతారని తెలియజేశారు. ఈ రక్తదానం చేయడం ద్వారా మనం ఎందరికో కొత్తజీవం అందించిన వారు అవుతారు అని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 177 యూనిట్ల రక్తాన్ని సేకరించాడం జరిగిందని అన్నారు. అనంతరం రక్త దాన%శీ% చేసిన వారికి పోలీస్ కమిషనర్ హెల్మెట్ లు ప్రదానం చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో అదనపు డి.సి.పి (ఎ.ఆర్) శ్రీ రామ్ చందర్ రావ్ నిజామాబాద్ ఎ.సి.పి శ్రీ రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఎ.సి.పి. శ్రీ మస్తాన్ అలి, పోలీస్ యునిట్ ఆఫీసర్ డా: సరళ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీ సతీష్, శ్రీనివాస్, జిల్లా ప్రభుత్వ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ ఇమ్రాన్ అలీ, సి.ఐలు, ఎస్.ఐలు, మోక్ష డ్రెస్సెస్ యాజమాన్యం శ్రీ ప్రవీణ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది, పోలీస్ యునిట్ హాస్పటల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు రక్తదానం చేసిన ప్రజలు హాజరుకావడం జరిగింది.

## రక్తదానం చేసిన
## హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ యువకులు






**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 29 (ప్రజా జ్యోతి)** పోలీస్ అమరవీరుల సంస్కరణ సందర్భంగా సిపి సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం తూంపల్లి హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ద్వారా ఐదుగురు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. రక్తదానం-మహాదానం అని ఒకరి రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడగలదాని,రక్తదానం వల్ల ఇతరులకు ప్రాణాపాయం నుంచి కాపాడటంతో పాటు, దాత ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. రక్తదానం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది, కేలరీలు ఖర్చవుతాయి, కొలెస్ట్రాల్ తగ్గుతుంది, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని తాను ఇప్పటివరకు 11 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిరికొండ ఎస్సై జె రామకృష్ణ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రక్త దాన దాతలుగా శ్రీకాంత్ వినోద్ రాజేందర్ సుదర్శన్ శేఖర్ పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న డబుల్ బెడ్
## రూమ్ అర్హులైన పేదలకు ఇవ్వాలి






**మోర్తాడ్ అక్టోబర్29(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూములను అర్హులైన పేదలకు కేటాయించాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్రజాపంథ నాయకులు బుధవారం ధర్నానిర్వహించి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి దేవారాం మాట్లాడుతూ 1994లో ధోన్పాల్ గ్రామంలోఇళ్లపట్టాల పంపిణీ జరిగిందని అక్కడ ధనిక కుటుంబాలకు చెందినవారు పేదలకు ఇవ్వకుండా అడ్డం పడుతున్నారని ఆరోపించారు. అదే విధంగా గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు డబుల్ బెడ్ రూములు కేటాయించారు సుమారు200 పైచిలుకు ఇండ్ల నిర్మాణాలు జరిగితే కేవలం160మాత్రమేగత ప్రభుత్వం పంపిణీ చేసి మిగతావాటిని ఆపడంతో పేదప్రజలకు ఇల్లులేని వారు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అని మాటలకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమవుతుందని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆల్రెడీ నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూములు పంచకుండా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని తక్షణమే మిగిలిన65 ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షుడు సారా సురేష్ మోర్తాడ్ మండల కార్యదర్శి జి కిషన్ కమ్మర్పల్లి మండల కార్యదర్శి అశోక్ మాస్ లైన్ జిల్లా ప్రజాపంతా మాస్ లైన్ ఆర్మూర్ సంయుక్త మండలాల కార్యదర్శి జి కిషన్ సత్యక్క దయాల్ సింగ్ అరుణ అంజలి డాక్టర్ శ్రీనివాస్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ, గడ్కోల్ భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలి

- హుస్సేన్ నగర్ సర్వేనెం.836 సీలింగ్‌లో భూములను కబ్జాలో ఉన్న పేదలకు ఇవ్వాలి
- సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ డిమాండ్
- సిరికొండ, గడ్కోల్ భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలి




**సిరికొండ, అక్టోబర్, 29 (ప్రజాజ్యోతి)** హుస్సేన్ నగర్ సర్వేనెం.836 సీలింగ్‌లో భూములను కబ్జాలో ఉన్న పేదలకు ఇవ్వాలనిసిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలోని పార్టీ కార్యలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు: సిరికొండ సర్వేనెం.532, గడ్కోల్ సర్వేనెం. 100 గల భూములను పేదలు ఆక్రమించి, పట్టాలు పొంది సంవత్సరాలు గడుస్తున్న పరిష్కారం కావడం లేదన్నారు. లబ్దిదారులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చిన అటవీశాఖ అధికారులు దున్నపోతుపై వడగండ్ల వాన పడ్డట్టు వ్యవహారిస్తున్నారని అన్నారు. పేదల భూములను అందులో పట్టాలు పొందిన భూములను తమ భూములని పచ్చగున్నాయ్ అన్నికూడ అటవీభూములే అన్నట్టుగా మొండిగా, ఏకపక్షంగా కంధకాలు త్రవ్వి అక్రమించుకోవడం సిగ్గుచేటు అన్నారు. పేదలు పట్టాలు పొందిన వాటికీ రావడం దారుణం అన్నారు. సీలింగ్ కింద ప్రభుత్వం తీసుకున్న హుస్సేన్ నగర్ సర్వేనెంబర్ 836 లో ప్రస్తుతం ధరణి వచ్చాక పాత దొరల సమయంలాగా తప్పుడు రికార్డ్ లను సృష్టించి మళ్ళీ విలువైన భూమాలను కబ్జా చేయడానికి పైరవికారులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒక వ్యక్తి లేదా కుటుంబం 54 ఎకరాలకు మించి భూములు ఉండకూడదుఅని, కానీ ఈ భూములు ఎలా ఒకే వ్యక్తిపై 280 ఎకరాలు ఎలా రికార్డ్ చేశారు అని అన్నారు. సీలింగ్ యాక్ట్ చెసె, అధికారులు చోద్యం చూస్తున్నారని, ఎందుకు పరిశీలించి చర్యలు తీసుకోవడం లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వచ్చాక అటవీ, రెవిన్యూ భూముల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని అన్నారు. ఇచ్చిన అన్ని హామీలు లాగా అటవీభూముల సమస్యను విస్మరిస్తే కేసీఆర్ లాగా ప్రజలు తీస్కరిస్తారు అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు అసైన్డ్ భూమాల సెటిల్మెంట్ కమిటీ వేశారు. కాని ఇప్పటి కైన పరిష్కారం దిషగా అలోచించాలి అని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా నాయకులు ఆర్. రమేష్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, మండల నాయకులు బి. కిశోర్, ఎం. అనిస్, జి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వడ్లను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 29 (ప్రజా జ్యోతి)** అకాల వర్షాలతో తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోపాల్ మండల కేంద్రంలో తడిసిన వరధాన్యాన్ని ఏఐకేఎంఎస్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ.. ఎండనక వాననక, చలినీ లెక్కచేయకుండా రైతన్నలు కష్టపడి పంటలు పండిస్తున్నారని, అకాల వర్షాల వల్ల చేతికోచ్చిన పంట చేజారి పోతుందని, రైతుల గుండె దుఃఖముతో కదులుతుందని ఆయన తెలిపారు. రైతు లేనిదే రాజ్యం లేదంటూ మాటలు చెబితే రైతులకు బాధలు తీరవని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని ఆయన అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచుతామని ప్రకటిస్తున్నప్పటికీ ఇంకా రోడ్లమీద వడ్లు వారబోసుకునే పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడంతోపాటు, వరి ధాన్యాన్ని ఐకెపి ,సహకార సంస్థలు యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా ట్పాలిన్లు అందజేయాలని అన్నారు. 80%సబ్సిడీతో డ్రాయ్యారు మిషన్ లను రైతులకుఅందజేయాలన్నారు. రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు కలిపి డబ్బులు జమ చేయాలని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యత విడనాడి యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న. సహాయ కార్యదర్శి ఏ చిన్నయ్య. న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి బి, నరసయ్య, రైతులు మంగల్పాడ్ మల్లేష్. ర్యాప చిన్నయ్య. కుమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం
# వెంటనే కొనుగోలు చేయాలి: మాస్ లైన్ పార్టీ డిమాండ్





**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 29** ఇందల్వాయి మండల కేంద్రంలోని. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని ప్రభుత్వ వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు ఆరుంగాలం కష్ట పడి రైతలు పంటలు పండిస్తే, అకాల వర్షాల వల్ల చేతికోచ్చినపంట చేజారి పోతుందని, రైతుల కండ్ల ముందే వరి ధాన్యం తడిసి ముద్దయితే రైతు గుండె బరువెక్కుతుందని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదంటూ రంకె లేస్తున్న పాలకులకు రైతుల బాధలు పట్టవా అని ఆయన నిలదీశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేననీ ఆయన అన్నారు. బోయిల్డ్ రైస్ మిల్స్ లను తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తే రైతులు దుఃఖము నుండి దూరం కావడానికి ఆస్కారం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచినామనీ ప్రకటిస్తున్నప్పటికీ ఐకెపి, సహకార సంస్థల నిర్లక్ష్యం వల్ల రైతులు బాధ పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లమీద వడ్లు ఆరా బోసుకునే పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. తడిసిన వరి ధాన్యం నల్లబడి, మొలకలెత్తుతుందని రైతులు వరి ధాన్యాన్ని తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు, దళారులకు అమ్మి నష్టపోతున్నారని, ఆయన తెలిపారు. వరి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడంతోపాటు, వరి ధాన్యాన్ని బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి రైతులకు అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అన్నదాతను ఆదుకోని ప్రభుత్వాలు పతనం కాక తప్పదని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని నమ్మించి, రైతుల భూకమతాలను కార్పోరేట్లకు అప్ప జెప్పే కుట్ర చేస్తోందని ఆయన అన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల వానలకు తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా పరిశ్రమల జిల్లాలో విరివిగా నెలకొల్పి రైతులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కార్యదర్శి బోశెట్టి మురళి సహాయ కార్యదర్శి మోహన్ గంగాధర్ మల్లేష్ రాములు గణేష్ సంధ్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బైరాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులపై వివాదం

- చేసేది ఒకరు - చెప్పుకునేది మరొకరు!
- ద్రోణ వల్లి సతీష్ పై మొగుల్ గొండ ఫైర్





**బాన్సువాడ,( బీర్కూర్), అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామంలో రోడ్ల మరమ్మతు పనులు వివాదానికి దారితీశాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లు బురద మయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిని గమనించిన మల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ ముళ్ళ పదం తొలగించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించారు. ఈ విషయంపై స్పందించిన సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు మోగుల్ గొండ 100 ట్రాక్టర్ల మొరం స్వచ్ఛందంగా వేయించమన్నారు. ఈ కార్య క్రమంలో గోపీనాథ్, పండరి పటేల్, విజయ్ పటేల్, పందుల లక్ష్మణ్, గొర్రెపాటి రాంబాబు, గణపురం లక్ష్మణ్, డోన్గాం గంగారం, తనబుద్ధి నారాయణ తదితరులు పాల్గొన్నారు. అయితే ఈ పనులు తాము చేశామని ద్రోణవల్లి సతీష్ పత్రికల్లో చెప్పుకోవడం పట్ల మోగుల్ గొండ అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో గులాబీ పార్టీలో ఉండి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా లక్షల రూపాయల బిల్లులు పనిచేయకుండానే పొందిన ఘనత సతీష్‌దేనని ఆయన విమర్శించారు. గ్రామంలో బాహబహీగా మారిన ఈ ఘటనపై ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం జోరుగా నడుస్తోంది.

## గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి



**సదాశివనగర్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)** మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సంఘాలను బలోపేతం చేయాలని ఏపీఎం ప్రసాద్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో కొత్త సంఘాలు ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధుల సంఘాలు, దివ్యాంగుల సంఘాలు ఏర్పాటు చేయడంలో ప్రధాన పాత్ర వహించాలని సూచించారు. గ్రామ సంఘాల సభ్యులు బ్యాంకులో నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా చూడాలన్నారు. సకాలంలో రుణాలు చెల్లించి 100% రికవరీ అయ్యేటట్లు చూడాలన్నారు. వరి కొనుగోలు కేంద్ర నిర్వహణ బాధ్యతలు చేపట్టడంతో వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామ సంఘాలు ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుంది అన్నారు. ఇందిర మా గృహాలు కట్టుకునే లబ్ధిదారులు గ్రామ సంఘాల నుంచి రుణం పొంది సదుపాయం కల్పించినట్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలం బాయ్, సీసీలు ఆంజనేయులు, గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా





**ఎల్లారెడ్డి, అక్టోబర్, 29(ప్రజా జ్యోతి)** రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల భాగంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పోలీస్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి హాజరయ్యారు. ఎల్లారెడ్డి డివిజన్ పోలీస్ సిబ్బంది, సీఐ రాజారెడ్డి ఎస్ఐలు,ప్రజా ప్రతినిధులు, యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో రక్తం అందక చాలా మంది మృత్యువాత పడుతున్నారన్నారు. యువత సన్మార్గంలో పయనించి శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోలీసులకు సహకరించాలన్నారు. పోలీసులు ప్రజల కోసమే 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారన్నారు. రక్తదానం చేయడం ద్వారా చాలా మందికి జీవదానం లభిస్తుందని, ఇది పునర్జన్మతో సమానమని వారు పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం మంచిదన్నారు. అనంతరం మృతి చెందిన పోలీస్ అమరవీరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి ఎస్సైలు బొజ్జ మహేష్, భార్గవ్, ఆంజనేయులు, ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్,దీపక్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ జనరల్ సెక్రటరీ జోషి శ్రీధర్, మండల చైర్మన్ జనార్దన్ రెడ్డి, తల సేమియా సిబ్బంది రెడ్ క్రాస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయండి

– మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి

– సింగూర్ డ్యాం మరమ్మత్తు సమయంలో ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రత్యేక ప్రణాళిక

– త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

– పటాన్ చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక


– సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్ చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు. పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే కు తెలిపారు. డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు, డివిజన్ ల్ పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో లసత్వం వహించవద్దని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్ పటాన్ చెరు తహశీల్దార్ రంగారావు, పటాన్ చెరు ఎంపీడీవో యాదగిరి, గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ విజయ లక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, ఏఈ మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాకీతో బెదిరించిన ఆగంతకులు

– అగంతకులను పట్టుకుని శిక్షించాలని డిమాండ్






**మిరుదొడ్డి, అక్టోబర్ 29, ( ప్రజా జ్యోతి ) :** తుపాకీ చూపించి భయభ్రాంతులకు గురిచేసిన అగంతకులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని రుద్రారం గ్రామస్తులు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో ఆర్.ఎం.పి డాక్టర్ లక్ష్మి నరసయ్య ఇంట్లోకి గత రాత్రి ఇద్దరు అగంతకులు మంకీ క్యాప్ లను ధరించి చొరబడ్డారు. తుపాకీ చూపిస్తూ సిరిసిల్ల నుండి వచ్చామని భయభ్రాంతులకు గురి చేయడంతో కుటుంబ సభ్యులు అరవడంతో, స్థానికులు అక్కడికి రావడం జరిగింది అన్నారు. వెంటనే తేరుకున్న అగంతకులు అక్కడినుండి ద్విచక్ర వాహనంపై పారిపోవడం జరిగిందన్నారు. గన్ తో బెదిరింపులకు గురిచేసిన అగంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, బాధితులు కోరుతున్నారు. గ్రామానికి గన్నుతో వచ్చి బెదిరింపులకు గురి చేశారని తెలియడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఎంతటి వారినైనా పోలీసులు పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్




**మిరుదొడ్డి, అక్టోబర్ 29, ( ప్రజా జ్యోతి ) :** అక్బర్ పేట భూంపల్లి మండలంలో నూతనంగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సోమిరెడ్డి ని మోతె గ్రామ మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎంపీడీవో సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎంపీడీవో సోమిరెడ్డి సన్మానానికి ధన్యవాదాలు తెలుపుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని అన్నారు. అదేవిధంగా ఎంపీడీవోగా పనిచేసిన జీహిరోద్దీన్ ను సన్మానించారు.

## రైతుల రాజ్యం లక్ష్యంగా రేవంత్ ప్రభుత్వం

– మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్

– వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** రైతుల సంక్షేమమే రేవంత్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు,జిన్నారం,ఊట్ల, గ్రామాల్లో వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం సతీష్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, "ప్రజా పాలనలో రైతులకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం. రైతు ఉత్పత్తులకు మంచి మద్దతు ధర,బోనస్ అందించి రైతు కుటుంబాలు సంతోషంగా ఉండేలా చర్యలు చేపడుతోంది," అని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించాలని, దళారుల దందాకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. "దళారుల వ్యవస్థను పాతరపెట్టి, రైతులకు 500 రూపాయల బోనస్ తో పాటు సరైన లాభం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం," అని ఏపిఎం సతీష్ అన్నారు. రైతే రాజు, తెలంగాణ రాష్ట్ర వెన్నెముక. రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి" అని పేర్కొంటూ, రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, ఉపాధ్యక్షుడు కలాలీ రాజు గౌడ్, మాజీ సర్పంచ్ శివరాజు, మాజీ ఉప సర్పంచ్ జింకల రవి, వీరభద్ర స్వామి ఆలయ డైరెక్టర్ మహేందర్ రెడ్డి, స్థానిక నాయకులు జాంగిర్ రెడ్డి, మోత కృష్ణ, పట్నం శ్రీనివాస్, నాగరాజు, పల్నాటి భాస్కర్, యనగండ్ల నరేందర్, గంగు రాజు, సీతారాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎడతెరిపి లేని భారీ వర్షాలు

– ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– పోలీస్ కమిషనర్ ఎస్యం విజయ్‌కుమార్



**సిద్దిపేట, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో మూడు రోజుల పాటు వరుసగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఎస్.యం. విజయ్‌కుమార్ సూచించారు. ఎవరికైనా వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదురైతే డయల్ 100,సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు వెంటనే సంప్రదించాలని సూచించారు. 24 గంటలు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని చెరువులు, వాగులు, వంకలు నిండిపోయి ఉధృతంగా ప్రవహిస్తున్నందున, ప్రజలు వాటి వద్దకు వెళ్లరాదన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ అధికారులు తమ పరిధిలోని చెరువులు, కుంటలు, వాగులను స్వయంగా పర్యవేక్షించి జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకొని విధులు నిర్వహించాలని తెలిపారు. రోడ్లు తెగిపోయిన చోట లేదా నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాల్లో ప్రజలను అడ్డగించి, స్టాపర్స్ లేదా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాత మట్టిగూడెల్లలో నివసిస్తున్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రమాదం ఉన్న ఇళ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు సహకరించాలని తెలిపారు. వాగులు, చెరువులు తిలకించేందుకు పిల్లలు లేదా కుటుంబ సభ్యులు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్థంబాలు, పరికరాలను ముట్టుకోకూడదు. ఏదైనా లోపం ఉంటే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అవసరమైతే ట్రాఫిక్ డైవర్షన్‌లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

## వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

– ట్రాఫిక్ ఎసిపి సుమన్ కుమార్



**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాల నేపథ్యంలో వాహన దారులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ ఎసిపి సుమన్ కుమార్ తెలిపారు.సిద్దిపేట ట్రాఫిక్ ఎసిపి సుమన్‌కుమార్, టౌన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ భారీ వర్షాల కారణంగా పట్టణంలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు, లోతట్టు ప్రాంతాలను స్వయంగా సందర్శించి, రోడ్డు పరిస్థితులు, నీటి నిల్వలు, దెబ్బతిన్న ప్రాంతాలు, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎసిపి పలు సూచనలు చేశారు.ప్రమాదకర రహదారి ప్రాంతాలను గుర్తించి, సంబంధిత శాఖలకు వెంటనే సమాచారం అందించామన్నారు .రోడ్డు మార్కులు, డ్రెయినేజీ క్లీనింగ్, నీటి పారుదల చర్యలు చేపట్టేందుకు మునిసిపల్ అధికారులతో సమన్వయం కొనసాగుతోందని తెలిపారువర్షాల సమయంలో రోడ్డు పై నీటి ప్రవాహం ఉంటే ఆ ప్రదేశాల గుండా జాగ్రత్తగా వెళ్లాలన్నారు. రోడ్డు జారుడు పరిస్థితుల కారణంగా వేగం నియంత్రణలో ఉంచాలని తెలిపారు.వర్షాల సమయంలో అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు.ట్రాఫిక్ సిబ్బంది సూచనలు, రోడ్డు నిబంధనలు, వాతావరణ శాఖ హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించి, ప్రమాదకర ప్రాంతాల వద్ద ఆగి పరిస్థితిని గమనించి, భద్రతతో ముందుకు సాగాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సీఐ రమణారెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఇటీవల జిన్నారం సిఐ ( బాహ్యావలయ అధికారి) గా బాధ్యతలు స్వీకరించిన రమణారెడ్డి బుధవారం రోజు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు,జిన్నారం సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సిఐ కి సూచించారు. ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సీఐ రమణారెడ్డి తెలిపారు.

## ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజిపల్లి లో ఆర్కే ఫౌండేషన్, ఆర్ వి ఎం హాస్పటల్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఆరోగ్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, న్యాయవాది రామకాంత్ మాట్లాడుతూ,భారీ వర్షం అడ్డంకిగా మారినా ప్రజల ఉత్సాహం, పాల్గొన్నారని తెలిపారు, హాస్పిటల్ వారు ముందుకొచ్చి పేద ప్రజలకు ఇలాంటి శిబిరాల ద్వారా సేవలు చేయాలని అన్నారు ఈ శిబిరానికి సేవలందించిన ఆర్విఎం ఆసుపత్రి యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## చట్టాలపై, పోలీస్ స్టేషన్ నిర్వహణపై అవగాహన







**రాయికోడ్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)** రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు ఈరోజు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గల స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ,పోలీస్ స్టేషన్ నిర్వహణ గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ప్రస్తుత సమాజంలో క్రైమ్ ఎలా జరుగుతుంది. నివారించడం ఎలా,చైల్డ్ లేబర్ మరియు సైబర్ నేరాలపై వివరించడం జరిగింది.నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి క్రైమ్ ఎలా తగ్గించాలని పూర్తిగా వివరించడం జరిగింది.విద్యార్థులు అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానాలు వివరిస్తూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా వైద్య నారాయణ ధన్వంతరి జయంతి



**సిర్గాపూర్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో బుధవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైద్య నారాయణ ధన్వంతరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం.రవి కుమార్ వైద్య నారాయణ చిత్రపటానికి పూలమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం.రవి కుమార్ మాట్లాడుతూ...నాయి బ్రాహ్మణుల మూల పురుషుడు వైద్య నారాయణ అని పేర్కొన్నారు. ఇందులో నాయి బ్రాహ్మణ నాయకులు అంజయ్య, సుభాష్, లక్ష్మణ్, నరేష్ పాల్గొన్నారు.

## ఫోక్ సాంగ్ ప్రోమోను లాంచ్ చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూర్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి** రుద్రవీణ ఫోక్స్ యూట్యూబ్ ఛానెల్ లో ప్రొడ్యూసర్ గోవిందరం ప్రశాంత్, సురేష్ సూర్య డైరెక్షన్ లో వస్తున్న ముత్యాల పందిరిలోన ఫోక్ సాంగ్ ను వంగ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం నాడు సాంగ్ ప్రోమో నీ లాంచ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంగ్ మంచిగా సక్సెస్ కావాలన్నారు అలాగే వారికీ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ తప్పకుండా రుద్రవీణ ఫోక్స్ యూట్యూబ్ ఛానెల్ నీ సబ్స్క్రయిబ్ చేసుకోని లైక్, కామెంట్స్ రూపంలో మీ సపోర్ట్ చేయాలని తెలిపారు.

## ఎమ్మెల్యే టిఆర్ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పరిగి నూతన ఎంపీడీవో హరిప్రియ రెడ్డి



**పరిగి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) :**
పరిగి మండల నూతన ఎంపీడీవో గా హరిప్రియ రెడ్డి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని పరిగి నూతన ఎంపీడీవో హరిప్రియ రెడ్డి పుష్పగుచ్ఛం అందించారు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే టిఆర్ హరిప్రియ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, పరిగి మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) :**
మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ లో భారీ వర్షాలు పడుతున్న ప్రజలు అప్రమత్తంగా వుండాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వివరించారు. అదేవిధంగా నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్లకూడదని అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదని సూచించారు. కరెంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దని, చిన్న పిల్లలను ఇంట్లోనే వుండే విధంగా చూడాలని అన్నారు. రైతులు తమ పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించాలని, భారీ వానలు వరదల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళకుండా తగు స్వీయ జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు.



## ఆగని నిరసనలు..

### విద్యాసంస్థలను తరలించోదని వర్షంలో ఒంటి కాలిపై నిరసన కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ

**కొడంగల్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :**
మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలించోదని కోడంగల్ లోనే ఏర్పాటు చేయాలని కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కో



కన్వీనర్ గంటి సురేష్ కుమార్, రమేష్ బాబు లు అన్నారు, బుధవారం కోడంగల్ లోని అంబేద్కర్ చౌరస్తాలో కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో వర్షం పడుతున్నా ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపుతో కోడంగల్ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు, కోడంగల్ అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తే తరలించడం సరికాదన్నారు, మెడికల్ కళాశాలకు, సమీకృత గురుకులాలు తరలించకుండా మరికొన్ని విద్యాసంస్థలను తీసుకువచ్చి కోడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటు చేయాలన్నారు, కోడంగల్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో కోడంగల్ అభివృద్ధి జరుగుతుందని భావిస్తే తీరా ఇతర ప్రాంతాలకు తరలించడంతో ప్రజలు నిరశాకు గురయరన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాని ఉదృతం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కేడిపి జేఏసీ నాయకులు రవి నాయక్. భీమరాజు.మసాని వెంకటయ్య.సూర్య నాయక్.శాంత్ కుమార్.ప్రవీణ్.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

**యాలాల్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి :-**
ఈనెల 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని తాండూర్ మార్కెట్ కమిటీ బాల్రెడ్డి పేర్కొన్నారు.



మంగళవారం రోజు యాలాల ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీకిచెందిన డైరెక్టర్లు లు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు యాలాల మండలం కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున ఇంట్టింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రచార కార్యక్రమానికి బయలుదేరిన తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జక్కపల్లి మొగులప్ప తిమ్మాయిపల్లి రాజు ఈ సందర్బంగా తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ మాట్లాడుతు వచ్చే నెల 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా. కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ యువ నాయకులు బయలుదేరారు.

## తుఫాను ప్రభావంతో పత్తి, మక్కజొన్న రైతులకు భారీ నష్టం

### బలమైన గాలులు, అకాల వర్షాలతో కోత దశలో ఉన్న పంటలు నేలమట్టం ప్రభుత్వం తక్షణ సాయం చేయాలని రైతుల విజ్ఞప్తి

**షాద్ నగర్,అక్టోబర్ 29:**
తాజాగా తీర ప్రాంతాలపై ప్రభావం



చూపిన తుఫాను వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పత్తి, మక్కజొన్న పంటలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. బలమైన గాలులు, అకాల వర్షాలు విస్తృతంగా కురవడంతో కోతకు సిద్ధంగా ఉన్న పంటలు నేలమట్టమయ్యాయి. పొలాల్లో నీరు నిల్వ ఉండటంతో పంటలు కుళ్లిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రైతులు చెబుతున్నట్లు, పత్తి పంటను కోతకు సిద్ధం చేస్తుండగానే వర్షం రావడంతో మొత్తం పెట్టుబడి వృథా అయిందని వాపోతున్నారు. మక్కజొన్న పంటలు కూడా వర్షం, గాలుల కారణంగా కూలిపోవడంతో దిగుబడి దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. “ఈ ఏడాది పంట బాగా వచ్చింది అనుకున్నాం. కానీ తుఫాను ఒక్కసారిగా దెబ్బతీసింది. ఇప్పుడు మాకు ఏదైనా సహాయం అందించకపోతే తీవ్ర



ఇబ్బందులు తప్పవు,” అని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేయడానికి సర్వేలు ప్రారంభించారు. అధికారులు తెలిపారు తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్న గ్రామాల్లో పంట నష్టాన్ని త్వరగా అంచనా వేసి, నష్టపోయిన రైతులకు సాయం అందించడానికి చర్యలు తీసుకుంటామని.అధికారులు తెలిపారు. రైతులు మాత్రం ప్రభుత్వం తక్షణమే పంట నష్ట పరిహారం ప్రకటించాలని కోరారు.

## తెలంగాణలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల టాపర్లకు శ్రీరామ్ లైఫ్ అవార్డ్స్ స్కాలర్‌షిప్‌లు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**
శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ




పాఠశాలలకు చెందిన 10 వ తరగతి టాపర్లకు స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేసింది. స్కాలర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా,ప్రతి నియోజకవర్గ టాపర్‌కు ఒకసారి 30,000 రూపాయల స్కాలర్‌షిప్ లభిస్తుంది, అయితే రాష్ట్ర స్థాయిలో మొదటి ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇస్తారు.ఈ స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల ఇంటర్మీడియట్ చదువుల సమయంలో అయ్యే ఖర్చులకు పాక్షిక ఆర్థిక సహాయాన్ని అందిస్తాయని భావిస్తున్నారు.
అర్హత ప్రమాణాల ప్రకారం, ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర బోర్డు పాఠశాలల విద్యార్థులు మాత్రమే ఈ స్కాలర్‌షిప్ పథకానికి అర్హులు. టాపర్ల జాబితాను తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ అందించింది.ఈ అవార్డు కార్యక్రమంలో ఐటీ,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్,పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాసన వ్యవహారాల శాఖల మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు పాల్గొని, విజేత విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.సి. శేఖర్, ఎండీ, శ్రీరామ్ లైఫ్, ఆర్. దురువాసన్, డైరెక్టర్,శ్రీనివాస రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీరామ్ లైఫ్ పాల్గొన్నారు.ఈ స్కాలర్‌షిప్ కార్యక్రమం శ్రీరామ్ లైఫ్ సంస్థ కొనసాగిస్తున్న సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు విద్యా సహాయం అందించాలనే కంపెనీ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.విలువ ఆధారిత విద్య యొక్క ప్రాధాన్యతను నొక్కి చెబుతూ,మంత్రి డి.శ్రీధర్ బాబు, విద్యార్థులు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,తెలంగాణ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు.ఆయన విలువలు, క్రమశిక్షణ,నైపుణ్యం కలగలసిన విద్య మాత్రమే యువతకు దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం సమాజానికి సేవ చేయాలనే మా లక్ష్యంతో అనుసంధానంగా ఉంది.ఈ కార్యక్రమం ద్వారా మరింత మంది విద్యార్థులు ప్రేరణ పొందుతారని, వారు తమ విద్యా ప్రయాణంలో మరియు జీవితంలో ఉన్నత స్థానాలు సాధిస్తారని మేము ఆశిస్తున్నాము,అని మిస్టర్.కాస్పారస్ జె.హెచ్. క్రోమ్హౌట్,ఎండీ %ండ% సిఇఓ, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలిపారు.

## తలకొండపల్లిలో ఎడతెరిపిలేని వర్షం కూలిన ఇల్లు

### - రాష్ట్ర ప్రభుత్వం అనుకోవాలని బాధితుల విజ్ఞప్తి
### - కూలిన ఇళ్లను పరిశీలించిన ఆర్ఐ శ్రావణ్ కుమార్,సెక్రెటరీ సత్యం

**తలకొండపల్లి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**
తలకొండపల్లిలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి చెరువులన్నీ నిండు కుండలను తలపిస్తున్నాయి.రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నీలకంఠ బిక్షపతికి చెందిన ఇల్లు కూలిపోయింది.ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని బాధితులు తెలిపారు.ఈ విషయాన్ని స్థానికుల ద్వారా అధికారులకు సమాచారం అందించడంతో కూలిన ఇంటిని బుధవారం ఆర్ఐ శ్రావణ్ కుమార్,స్థానిక పంచాయతీ కార్యదర్శి సత్యం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షానికి కూలిపోయిన ఇంటి వివరాలు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు.ప్రభుత్వపరంగా తమను ఆదుకోవాలని సహకారం అందించాలని బాధితుడు అధికారులకు విన్నపించారు.ఎడతెరిపి



లేకుండా కురుస్తున్న వర్షాలకు పాత ఇండ్లలో ఉండకూడదని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

## ప్రజలు ఆశించిన మార్పు రాలేదు : బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఈరోజు షేక్‌పేట్ డివిజన్ లో బీజేపీ బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ప్రముఖులు,డివిజన్ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్,బూత్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశానికి కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి,సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి,జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,షేక్ పేట్ డివిజన్ ఇన్చార్జులు బంగారు ప్రకాష్, రఘునాథ్ రావు,మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర నాయకులు సుభాష్ చంద్ర,షేక్ పేట్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ హాజరై ఎన్నికల ప్రచార తీరును పరిశీలించి,గెలుపే లక్ష్యంగా చేపట్టవలసిన ప్రచార తీరును బీజేపీ నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి నాయకుడు, కార్యకర్త వారికి కేటాయించిన ప్రాంతాల్లోని ఓటర్లను క్షేత్రస్థాయిలో కలుసుకొని ప్రజలతో మమేకమై, బీజేపీ అభివృద్ధి విధానాలు మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకువివరించాలని,సూచించారు.గెలుపోటములను నిర్ణయించేది ఒక్క ఓటేనని గుర్తుచేసి,జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ క్లస్టర్ ఇంచార్జులు,బూత్ ఇంచార్జులు,స్థానిక నాయకులు సమన్వయంతో ప్రతి ఓటరిని సంప్రదించి అధిక పోలింగ్ జరగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు మోసపూరితమైనవని,వాటి వాస్తవ స్థితిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని అన్నారు. నవంబర్



11న జరగబోయే ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేలా కోఆర్డినేటర్లు,ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలతో మమేకమవుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను మరియు గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిపై చూపిన నిర్లక్ష్యాన్ని వివరించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్, స్వామి గౌడ్, వరలక్ష్మి ధీరజ్, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారామ్, స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు చెక్కుల పంపిణీ

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):**
వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజక వర్గం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణలో బాగంగా ఇండ్లు



కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా చెక్కుల పంపిణి చేశారు. బుధవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణ లో బాగంగా దేవాలయ అభివృద్ధి కి సంబంధించి ఇండ్లు ఇస్తున్న నిర్వాసితులకు నష్టపరిహారంగా చెక్కులను జిల్లా కలెక్టర్ పంపిణి చేశారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, సంబంధిత అధికారులు నిర్వహించారు.

## మోత్కూర్ గ్రామంలో శరవేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు

**దోమ అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి ) :**
మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి మోత్కూర్ గ్రామ





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె ఆనంద్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపాల్,షబ్బీర్, మురళీధర్ రెడ్డి చెన్నయ్య,ఇస్వయ్య తెలిపారు.దాదాపు 23 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు వేగిరం చేశారన్నారు.మిగతా లబ్ధిదారులు కూడా త్వరలో ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు.అదేవిధంగా చెంచు కాలనీకి 47 ఇళ్లు జరగడం జరిగింది కానీ వారికి స్థలం కేటాయింపు జరగలేదు దాని గురించి కూడా ప్రయత్నం చేయడం జరిగింది.ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామంలో అర్హులైన ప్రతి పేదవారికి తప్పకుండా విడతలవారిగా ఇళ్ళు మంజూరయ్యేలా కృషిచేస్తమని తెలియజేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):**
జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయాలని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దని సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. పాతబడిన ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండవద్దని. ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని అన్నారు. వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నిత్య వ్యాయామం తో మెరుగైన ఆరోగ్యం

## --ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 29,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం 25వ వార్డు తులసీనగర్ లో హనుమాన్ వ్యాయామశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి వ్యాయామశాల యాజమా



న్యానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలి అంటే వ్యాయామం తప్పనిసరి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ వ్యాయామశాల వ్యవస్థాపక అధ్యక్షులు నీలగిరి వికాస్ రావు,ఆరుముల్ల పవన్, మాజీ కౌన్సిలర్ జంబర్తి రాజ్ కుమార్, చంద పృథ్వి, నాచుపల్లి రెడ్డి, తోపార రమేష్,రమణ ఒంటిపులి రాము వికాస్ దాము వెంకట రమణ వినయ్ రాజేష్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ముదిరాజులు ఐక్యంగా ఉండాలి

## - మండలాధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్.

మల్లాపూర్ అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:

ముదిరాజులు పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండి అన్ని రంగాలలో ముందుకెళ్లాలని మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలంలోని వాల్గొండ,పాత ధామ్ రాజ్ పల్లి, కొత్త ధామ్ రాజ్ పల్లి,ఓబు లాపూర్,మొగిలిపేట ముదిరాజు సంఘ నాయకులని కలిశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులు పార్టీలకతీతంగా అన్ని రంగాలలో ముందుకెళ్లాలని రాజ్యాధికార వాటా కోసం పోరాడాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్ నుండి జడ్పీటీసీ స్థాయి వరకు పోటీలో ఉండి గెలుపు దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బోయిని హనుమండ్లు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ పల్లి మధు, బోండ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు టీకాలు వేయించాలి

## జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ప్రకాష్



కొడిమ్యాల,అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి):

పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ రైతులకు సూచించారు.బుధవారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను మండల పశువై ద్యాధికారులు డాక్టర్ రాకేష్,డాక్టర్ కమలాకర్ తో కలిసి ఆయన పరిశీలిం చారు.ఆయన మాట్లాడుతూ గాలికుంటు టీకాల ద్వారా పశువులకు వ్యాధుల నుంచి రక్షణ లభించడమే కాకుండా వాటి ఉత్పత్తిలో కూడా మెరుగుదల కలుగుతుందని అన్నారు.ఎలాంటి అపోహలు నమ్మకుండా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్మూలనకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహాయక సిబ్బంది రాజేషం,రవీందర్ బాబు,రాజు,ఉదయ్,పాడి రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ..

## – జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్29,ప్రజాజ్యోతి..

వాతావరణ శాఖసూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని , అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన



జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ కోరారు.

# "మొంథా" తుఫాన్ తో రైతన్నలకు చింత....

- కల్లాల్లో వరి ధాన్యం కుప్పలు...
- నత్తనడక కొనుగోళ్ళతో రైతన్నకు అపారనష్టం...
- టార్పాలిన్ లు లేక తడుస్తున్న ధాన్యం..
- ప్రభుత్వం పట్టించుకోవాలని ఆవేదన...

రామడుగు,అక్టోబర్ 29(ప్రజా జ్యోతి)

ఆరుగాలం కష్టపడి పండించిన పంట కాస్త తుఫాను పాలు అయ్యేలా కనిపిస్తున్నది రైతన్నలు ఆందోళన చెందుతున్నరు.కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టేందుకు తండ్లాడుతున్నారు.అలాగే ఖరీఫ్ వరి పంట పొలాల కోతలు ప్రారంభమై సుమారు 20రోజులు గడుస్తున్న అధికారులకు,ప్రజాప్రతినిధులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై పట్టించుకున్న నాథుడే లేడని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రామడుగులో ఈ ఖరీఫ్ సీజన్లో వరి పంటను రైతన్నలు ఇతరులు సాగు చేశారు.వరి పంట కోతలు రామడుగు మండలంలోని అన్ని గ్రామాలలో 20 రోజుల క్రితం ప్రారంభమయ్యాయి.కాగా గత వారం రోజుల నుండి మోన్తా తుఫాన్ ప్రభావంతో గుండి,గోపాలరావుపేట రామడుగు,వెదిర తదితర గ్రామాలలో అక్కడక్కడ భారీ వర్షంతో పాటు చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి.దీంతో వరి పంట కోసిన రైతన్నలకు కొనుగోలు సెంటర్లలో ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించాల్సిన టార్పాలిన్ కవర్లు లేక వరి ధాన్యం తడుస్తూనే ఉన్నాయి.ఇక మరో పక్క వరి పంట



పొలాలు వర్షాలకు నేలపైన పడిపోవడంతో వర్షం కురిసి భూమి తేమ ఆరడం లేదు.అటు హార్వెస్టర్ల యజమానులు ఇదే అదునుగా చేసుకొని టు వీల్ కోయాల్సిన వరి పంటను ఫోర్ వీల్ యంత్రంతో కోయడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నరు.దీంతో రైతన్నల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చిన ధాన్యం రాశులను రైతులు ఆరబెట్టలేక నానా అవస్థలు పడుతున్నారని గగ్గోలు పెడుతున్నారు.20 రోజుల క్రితం వరి పంట





కోసినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు సెంటర్లలో గత వారం క్రితం నుండే ప్రజా ప్రతినిధులు కొనుగోళ్ళను ప్రారంభించారు.ప్రస్తుతం ఇంకా కొనుగోళ్ల సెంటర్ల ప్రారంభం కొనసాగుతూనే ఉంది..కొనుగోలు సెంటర్లలో ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ మండలంలో ఎక్కడ కూడా వరి ధాన్యమును తూకం వేసి ధాన్యాన్ని రవాణా చేసిన దాఖలాలు లేవు.వరి ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి తూకం వేసినట్లయితే సెంటర్లలలో భారీగా ధాన్యం కుప్పలు తగ్గిపోయేవి.వాతావరణ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తుఫాన్ ఎఫెక్ట్ ఉంటుందని రైతన్నలకు సూచిస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వేగవంతం చేయడం లేదు.అలాగే తుఫాను ఎఫెక్ట్ తో వరి ధాన్యం కోయాలో వద్దు అనే సందిగ్ధంలో రైతన్నలు కొట్టుమిట్టలాడుతున్నారు. అటు సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తడిచిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రవాణా చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో మండలంలో రైతన్నలు వరి ధాన్యం ఆలస్యంగా కొనుగోళ్లపై ప్రభుత్వ,అధికారులపై మండిపడుతున్నారు.మరి ఇప్పటికైనా తుఫాన్ ప్రభావం ఉన్నందున వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు.

# తుఫాన్ వల్ల రైతులు పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## స్థానిక ఎమ్మార్వో రామచంద్రం

ముస్తాబాద్ : అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల స్థానిక తాసిల్దార్ రామచంద్రం రైతులకు పలు సూచనలు తెలిపారు.ఈ సందర్భంగా మొంథా తుఫాన్ వలన స్వల్ప అధిక భారీ వర్షాలు ఉన్నందున మండలంలోని రైతులకు తగు జాగ్రత్త లు తీసుకోవాల్సిందిగా కోరారు. రైతులు హార్వెస్టర్ ద్వారా కోసిన వరి పంటను ఇప్పటికే ధాన్య కొనుగులు



కేంద్రంలకు వచ్చి తూకం వేసినా వాటిని వెంటనే రైసుమిల్క్ తరలించాలని కోరారు,ధాన్యం కేంద్రం లో అరపోసేందుకు ఉన్నా ధాన్యం కుప్పలు గా చేసి తగిన కవర్ తో కప్పివుంచి నీరు వెళ్లకుండా చూసుకోగలరు అని తెలిపారు, రైతులు వర్షాలు తగ్గే వరకు అర్వెస్టర్ కోతలు వెంటనే నిలిపివేయలని అన్నారు,రైతులు తగు ముందు జాగ్రత్త లు పాటించి పంట నష్టం కాకుండా అధికారుల కు సహకరించగలరు అని తెలిపారు

# ప్రతి ధాన్యం గింజను ఆంక్షలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలి...

## - సహకార సంఘం అధ్యక్షుడు..వీర్ల వెంకటేశ్వరరావు...

రామడుగు, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి)

ఆంక్షలు లేకుండా ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని సహకార సంఘం అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా బుధవారం

రామడుగు మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల సహకార సంఘం అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా రామడుగు మండల కేంద్రంతో పాటు గోపాలరావుపేట్ వెంకట రావుపల్లి లక్ష్మీపూర్ చిప్పకుర్తి రామచంద్రపూర్ పందికుంట దేశరాజు పల్లి గ్రామాలలో బుధవారం నాడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం



జరిగింది.. అనంతరం సహకార సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల లో విక్రయించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్ర సెంటర్లలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా సహకార సంఘం తరఫున టార్పిన్ కవర్లతోపాటు గన్ని సంచులను అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన వెనువెంటనే ప్రభుత్వం విక్రయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్, వైస్ చైర్మన్ పిండి సత్యం,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల వెంకటరెడ్డి,నాయకులు నా గి శేఖర్,జూపాక మునీందర్,దేవా అనంతరెడ్డి పంజాల శ్రీనివాస్ బొమ్మరిని తిరుపతి ఎండి అబ్దుల్ అజీజ్ మునీందర్ తదితరులు పాల్గొన్నారు..

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనీ బిక్షాటన

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి )

ఈరోజు ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాత బస్టాండ్ ఆవరణలో ప్రజలకు విద్యార్థుల సమస్యలను తెలుపుతూ వర్షంలో దోసెడు పట్టి భిక్షాటనతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్ ,మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల పాత బస్టాండ్ ఆవరణలో దోసెడు భిక్షాటనతో నిరసన" చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం కావస్తున్న విద్యారంగనికి ఇచ్చిన హామీలు గాలికొదిలేసిన పరిస్థితి అన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సం"లు అధికారంలో ఉన్న విద్యార్థులకు అన్యాయం చేసింది విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడిన రాష్ట్రం మళ్ళీ అదే దిశగా విద్యార్థుల బలిదానాలు కోరుకుంది పూర్తిగా విద్య వ్యవస్థ భ్రష్టు పట్టించింది గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తెలంగాణ ఇచ్చిన పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలు మరిచిపోయారా అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఏఐఎస్ఎఫ్ అండగా ముందుతుందాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రియంబర్స్మెంట్ బకాయిలు పాతవి, కొత్తవి అనకుండా మొత్తం వెంటనే విడుదల చేయాలి. సర్కార్ ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థులకు న్యాయం చెయ్యాలి లేని యడల





ఇటీవల ప్రవేటు దసరాలోగా 600 కోట్లు రిలీజ్ చేస్తామని, దీపావళి తర్వాత 600 కోట్లు రిలీజ్ చేస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పింది ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను ఆదుకోండి. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల ఇంకెప్పుడు ? ఫీజు భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ జిల్లా, కార్యదర్శిపాల్గొన్నారు మంద అనిల్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య నాయకులు శశి కుమార్, బట్టి హరికృష్ణ, రాహుల్, సంపత్, శ్రీకాంత్, సన్నీ పాల్గొన్నారు

# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో కేంద్ర నిధులు

- అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు
- మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్


రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి )

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్& మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి





సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్&మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు.ఈ



సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఐకెపి,ధాన్యం కొనుగోల్లు త్వరితగతిన చేయాలి

## హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్

జమ్మికుంట, అక్టోబర్29 ( ప్రజాజ్యోతి ):



రాష్ట్రానికి మొంథా తుఫాను ప్రభావం మరో రెండు రోజులు ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో,చలి గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని దీని దృష్ట్యా హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరూ అ ప్రమ త ్తంగా ఉండాలని,ముఖ్యంగా ఇది వరి కోతల సమయం కాబట్టి పత్తి,వరి రైతులు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు చెప్పే సూచనలను పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు ధాన్యం కొనుగోలు విషయంలో త్వరితగతిన పూర్తి చేయాలని రైతులకు ఇబ్బంది కలగకుండా టార్ఫలిన్ కవర్లు అందించాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని తెలిపారు..

# జూబ్లీహిల్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా మండల అధ్యక్షులు ప్రచారం

ముస్తాబాద్: అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి )

జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు ఆకాంక్షిస్తూ జూబ్లిహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ కి సంబంధించిన 71,72 బూత్ లకు ఇంచార్జ్ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి నేతృత్వంలో ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి. పాల్గొన్నారు,ఈ సందర్భంగా డివిజన్ లో ఇంటి ఇంటి కి వెళ్ళి కర



పత్రాలు అందజేసి మన కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి నవీన్ యాదవ్ ని హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు, అనంతరం డివిజన్ నాయకులతో పార్టీ బలోపేతం పై సమావేశం నిర్వహించి పలు విషయాలు గురించి చర్చించారు,ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ నాయకులు వేములవాడ నియోజకవర్గం అన్ని మండలాల నాయకులు అలాగే సిరిసిల్ల నియోజకవర్గం అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుపాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దారు మద్దెల రమాదేవి

ముదిగొండ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి)



మొంథా తుపాన్ వర్షాభావ పరిస్థితులతో మండల ప్రజలు అప్రమత్తంగా వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దారు మద్దెల రమాదేవి తెలిపారు.ముఖ్యంగా మొంథా తుపాన్ కారణంగా ఈదురుగాలి ఎక్కువ వీచే అవకాశం ఉన్నందున,పాత పడిన ఇంటిలో,పాత గోడల వద్ద ఉండకూడదు,కరెంట్ సంబంధించి పనులు చేయవద్దు, కరెంట్ స్తంభాలను తాకకూడదు,చిన్న పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు,వర్షం పడుతున్నపుడు రోడ్డుమీద,చెట్ల కింద ఉండకూడదు, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదకర మని విజ్ఞప్తి చేస్తూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు,వరద ప్రభావం ఉన్న కాలువులు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ అధికారులు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంతాల గ్రామాలను పర్యవేక్షణా చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు, తూఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవిన్యూ,పంచాయతీ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు,దయచేసి అత్యవసర సమయాలలోనే బయటకు వెళ్లాలని ఈ జాగ్రత్తలు పాటించాలని కోరారు.ప్రభుత్వం విద్యార్థులకు సెలవు ప్రకటించ డంతో ఈ రెండు రోజులు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## మొంథా తుపాన్ ప్రభావం ముదిగొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సీఐ వడ్డేపల్లి మురళి

ముదిగొండ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి)

మొంథా తుపాన్ వర్షాభావ పరిస్థితులతో మండల ప్రజలు అప్రమత్తంగా వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ వడ్డేపల్లి మురళి తెలిపారు. ముఖ్యంగా మొంథా తుపాన్ కారణంగా ఈదురుగాలి ఎక్కువ వీచే అవకాశం ఉన్నందున ,పాత పడిన ఇంటిలో, పాత గోడల వద్ద ఉండకూడదు, కరెంట్ సంబంధించి పనులు చేయవద్దు, కరెంట్ స్తంభాలను తాకకూడదు,చిన్న పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్లకుండా చూసు కోవాలి,వర్షం పడుతున్నపుడు రోడ్డుమీద,చెట్ల కింద ఉండకూడదు, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదక రమని విజ్ఞప్తి చేస్తూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించినారు దయచేసి అత్యవసర సమయాలలోనే బయటకు వెళ్లాలని ఈ జాగ్రత్తలు పాటించి అత్యవసర సహాయాల కొరకు 100కు సదరు నెంబర్ నకు తెలియ జేయవలసినదిగా కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు సెలవు ప్రకటించడంతో ఈ రెండు రోజులు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.




## అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితులు,సమస్యలకు వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్



అనుదీప్ దురిశెట్టిబుధవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా మన ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.తుఫాన్ నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద సహాయక చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా ప్రమాదాల్లో చిక్కుకుంటే వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేయాలని అన్నారు.వరదలు, భారీ వర్షాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ ఫోన్ నెంబర్ 9063211298 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావద్దు

చింతకాని ప్రజా జ్యోతి

స్థానిక భారీ వర్షాల కారణంగా చింతకాని మండల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి. బుధవారం గురువారం అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు



రావొద్దు. చెరువులు, వాగులు వద్దకు వెళ్ళకూడదు.చేపల వేటకు వెళ్ళకూడదు మట్టి గోడలు ఇళ్ళు ఉన్నవారు అప్రమత్తం గా ఉండగలరు. రైల్వే కాలనీ నాగులవంచ మధ్య బండి రేవు వాగు పొంగి రోడ్డు పైకి నీళ్లు రావడం తో రోడ్డు కు ఇరువైపులా ట్రాక్టర్ లు పెట్టి రాకపోకలు నిలిపివేయడమైనది. ఇలాంటి ప్రమాదం జరిగిన,ఇంటి డామేజ్ జరిగిన తహసీల్దార్ కార్యాలయానికి సమాచారం ఇవ్వవలసినదిగా తెలియజేయనైనది.

## అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం కలెక్టరేట్ లోని ప్రజ్ఞా మీటింగ్ హాల్‌లో అదనపు కలెక్టర్ డా. శ్రీజ అధ్యక్షతన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించగా బయో మెడికల్ వ్యర్థాల



నిర్వహణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. శ్రీజ మాట్లాడుతూ, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రధాన ఉద్దేశ్యం, వైద్య మరియు సంబంధిత కార్యకలాపాల ద్వారా ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సురక్షితంగా నిర్వహించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ రక్షణను కాపాడడం అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో 37 ప్రభుత్వ వైద్య సంస్థలు, 592 ప్రైవేట్ ఆసుపత్రులు, ఒక వెటర్నరీ హాస్పిటల్ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి లైసెన్స్ పొందినవని తెలిపారు. అదనంగా 4 వాహనాలు బయో మెడికల్ వ్యర్థాల సేకరణ మరియు రవాణా కోసం అందుబాటులో ఉన్నాయని వివరించారు. వైద్యశాలలు బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016ను కచ్చితంగా పాటించాలని, వ్యర్థాలను మూల స్థాయిలోనే నాలుగు రంగుల కేటగిరీలలో పసుపు, ఎరుపు, తెలుపు, నీలం వేరు చేయాలని సూచించారు. మూడు విభాగాలు కలిసి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. వచ్చే నెల రెండవ వారంలో కలెక్టర్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన మరో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా జిల్లా వ్యాప్తంగా వైద్య వ్యర్థాల సక్రమ నిర్వహణకు పునాది వేయడం, పర్యావరణ పరిరక్షణ దిశగా మరింత బలోపేత చర్యలు తీసుకోవడం లక్ష్యంగా నిర్ణయించబడింది. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి , గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ ఎం.నరేందర్ ,ఐ.ఎం.ఏ. కార్యదర్శి డాక్టర్ ఎం. కోటేశ్వరరావు , డీ.సీ.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర గౌడ్ , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చందు నాయక్, డాక్టర్ పి. వెంకటరమణ , డాక్టర్ పి. రామారావు , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఆర్. రవీందర్ , శ్రీ షారుఖ్ గజ్జర్ AWM కన్సల్టెంట్, ఎం. శ్రీనివాసరావు పర్యావరణ ఇంజనీర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అధికారులు ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి

ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమజ్జన ఘాట్,బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్,కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు.మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగు తున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని,అధికారులకు సహకరించాలని,వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని,



ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు.అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్,మున్సిపల్,పోలీస్,ఇరిగేషన్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తి మార్గం సేవా భాగ్యం -

### -తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు

భద్రాచలం ,అక్టోబర్ 29,ప్రజాజ్యోతి : భద్రాచలం పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో ప్రతి బుధవారం జరుగుతున్న నిత్య అన్నదానం కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న ఆయన భక్తులకు స్వయంగా అన్నం వడ్డించి సేవా కార్యక్రమంలో భాగమయ్యారు.

అన్నదానం మహత్యాన్ని వివరించిన తహసీల్దార్ అన్నదానం అన్నది దైవ సేవల్లో శ్రేష్ఠమైనది అన్నదాత సుఖీభవ అనే దైవ సందేశాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ అనేక మందికి ఆకలి తీర్చటం ద్వారా పుణ్యఫలితాన్ని అందిస్తుంది అని పేర్కొన్నారు. భక్తి వినయం నియమాచరణలతో సాగేదే అయ్యప్ప మార్గమని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మండల దీక్ష, అయ్యప్ప స్వామి భక్తి మార్గం సద్గుణాల పెంపు, సహనం,సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన గుర్తుచేశారు. శబరిమల యాత్ర మనోనిగ్రహం, క్రమశిక్షణ, భక్తి అనే మూడు విలువల సమ్మేళనం అని వివరించారు.

ఈ కార్యక్రమంలో అర్చకులు వేద మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరహర స్వామీ శబరిమలయ్య నినాదాలతో దేవాలయ పరిసరాలు మ్రోగిపోయాయి. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనానికి విచ్చేశారు.

ఈ సేవా కార్యక్రమం నిర్వహణలో దేవాలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప మాల దీక్ష స్వాములు పాల్గొన్నారు .భక్తులు కీలక పాత్ర పోషించారు . ప్రతి వారమూ భక్తుల కోసం



ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు

## రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

### - నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం

భద్రాచలం టౌన్, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):

భద్రాచలం పట్టణం లోని నాలుగో వార్డ్ పరిధిలోని మేదర్ బజార్, గొల్ల బజార్ డాక్టర్ చంద్రప్రసాద్ వీధి తదితర ప్రాంతాలలో రోడ్డులను మరమ్మతులు చేపట్టాలని నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ రోడ్లను తోవ్వేరని ఆ తర్వాత వాటిని మరమ్మతులు చేయటం మరిచారని అన్నారు. నాలుగో వార్డు పరిధిలోని మూడు వీధిలలో రోడ్లు పూర్తిగా ఇవ్వడంతో ద్విచక్ర వాహనాలు సైతం తిరిగే అవకాశం లేకుండా పోతుందని ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమస్య పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ నిధుల నుండి



వెంటనే రోడ్లను మరమ్మత్తు చేపట్టాలని లేని ఎడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం శాఖ కార్యదర్శి ఎస్ డి ఫిరోజ్ అభివృద్ధి కమిటీ సభ్యులు గంగాధర్ రావు, పి వి సత్యనారాయణ, మల్లేశ్వరరావు, వరబాబు, బిర్రు సుధాకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం ఏజెన్సీపై మొంథా తుఫాను తీవ్ర ప్రభావం

### భద్రాచలం-రాజమండ్రి ఘాట్రోడ్డు మూసివేత

### తీవ్రంగా నష్టపోతున్న వరి, పత్తి రైతులు

భద్రాచలం, అక్టోబర్ 29,ప్రజాజ్యోతి : భద్రాచలం ఏజెన్సీపై మొంథా తుఫాను తన ప్రతాపాన్ని చూపుతోంది.



రెండు రోజులుగా జల్లులతో కూడిన వర్షం పడగా బుధవారం భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం అంతా అస్తవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా భద్రాచలం- రాజమండ్రి ఘాట్ రోడ్డును పూర్తిగా మూసివేసారు. కొండచరియలు విరిగిపడటంతో ముందస్తుగా ఏపీలోని అల్లూరి జిల్లా అధికారులు వాహనాలను అనుమతించడం లేదు. అలాగే భద్రాచలం పట్టణంలో ముసురుతో కూడిన వర్షం కురుస్తుండటంతో పట్టణంలో వ్యాపార కార్యకలాపాలు మందగించాయి. పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. అలాగే డివిజన్ లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో రైతులు వేసిన పత్తి, వరి పంటలపై తీవ్ర ప్రభావం పడింది. కాయపూసిన పత్తి వర్షాలకు నేలరాలుతోంది. అలాగే వరి పైరు కోత దశకు చేరుకుంటుండటంతో పలు గ్రామాల్లో పంటలు నేలకొరుగుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరింతగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా భద్రాచలం లోని విజయవాడ- జగదల్పూర్ జాతీయ రహదారిపై వర్షం కారణంగా బస్టాండు సమీపంలో రోడ్డుపై జారిపడిపోయింది. దీంతో వాహనంను ట్రాఫిక్ పోలీసులు పొక్లెయిన్ సహాయంతో పక్కకు తీసారు.2

## కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.కొనిజర్ల మండలం



అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో స్థానిక పోలీసులను ఎన్ డి ఆర్ ఎఫ్ బృందలను అప్రమత్తం చేశారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్ష కార్యదర్శులుగా కొత్తా రామకృష్ణ , చెంచు సుబ్బారావు

భద్రాచలం టౌన్, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి)

భద్రాచలం పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యర్యంలో స్థానిక ఆర్య వైశ్య సత్రం నందు బుధవారం జరిగిన సమావేశం లో పట్టణ ఆర్య వైశ్య సంఘం నకు కొత్త గా కమిటీన ఎన్నుకోవడం జరిగింది.,అధ్యక్షులు గా కొత్తా రామకృష్ణ ,ప్రధాన కార్యదర్శి గా చెంచు సుబ్బారావు,కోశాధికారి గా యండూరి వీర భద్రం ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ ఈ నవంబర్ 16వ తేదీన కార్తిక మాసం సందర్భం గా ఆర్య వైశ్య వన సమారాధన ఘనముగా నిర్వహిస్తాము అని తెలిపినారు, ఈ కార్యక్రమం లో యశోద రాంబాబు గారు,ప్రభాకర్ గుప్తా,కంభంపాటి సురేష్,యశోద నగేష్,భండారు కృష్ణయ్య, పద్మనాభుని వాసు,రేపాక రాంబాబు, ఆర్య వైశ్య సంఘం పెద్దలు,సభ్యులు పాల్గొన్నారు.



## చేతికందిన పంట.. చేజారిపోయే

-ఎడతెరిపిలేని వర్షంతో నీట మునిగిన పంటలు

-వందల ఎకరాల్లో నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి

-ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు

ఇల్లందు, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:

వరుణుడి ఉగ్రరూపంతో రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నీటమునిగాయి. చేతికొచ్చిన మొక్కజొన్న, వరి, పత్తి పంటలు నీళ్లలో తేలియాడుతున్నాయి.. తుఫాను ప్రభావంతో రైతన్న శ్రమ వృధాగా మారడంతో పాటు రుణాలు తెచ్చి పెట్టిన పెట్టుబడులు సైతం వరదల్లో పంట రూపంలో కొట్టుకుపోయాయి.. ఈ ఏడాది ఆది నుంచి వరుణదేవుడు రైతుల పాలిట శాపంగా మారటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు..






చేతికొచ్చిన మొక్కజొన్న పంట కళ్ళల్లో రహదారులపై ఆరబోసుకున్న తరుణంలో తుఫాన్ ప్రభావంతో వరదల్లో కొట్టుకుపోయి నీటి తేలుతుంది. వందల క్వింటాళ్ల మొక్కజొన్న కళ్ళముందే నీళ్ల పాలు అవ్వడంతో రైతులు గుండెలు బాదుకుంటు న్నారు. ఇక చేతి కొచ్చిన వరి వర్షం ఈదురు గాలులతో నేలమ్మ తల్లిని ముద్దాడుతుంది. మరికొన్ని ప్రాంతాల్లో నీళ్లలో మునిగిపోయింది. పత్తి పంటలు వర్షంతో తీవ్రంగా దెబ్బతినడంతో ప్రకృతిని నేలమ్మ తల్లిని నమ్ముకున్న రైతన్నకు చివరకు వరుణదేవుడు కంటతడి పెట్టించాడని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వర్షాభావంతో చెమటోడ్చి న రైతన్నకు ఈ ఏడాది నిరాశే ఎదురైందని చెప్పొచ్చు. తుఫాన్ ప్రభావంతో మరో రెండు రోజులపాటు వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన తమకు ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని పలువురు రైతులు రోదిస్తూ ప్రభుత్వాన్ని వ్యవసాయ అధికారులను చేతులెత్తి మొక్కుతున్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

ఇల్లందు, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం కృష్ణయ్య ఆదేశాల మేరకు బుధవారం యస్ఓటూ జియం కార్యాలయంలో ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఏయంబి, ఏ, బి – టైపు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ



కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కోసం ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూ జియం రామస్వామి మాట్లాడుతూ హాజరై అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వార్టర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ జి.సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ జి వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి)

"మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.



తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు.. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు.తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి..

గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచే పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ +టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

మొదటిపేజీ తరువాయి..

ప్రవేశ పెట్టాలని ట్రాయ్ అంగీకరించింది. అక్టోబర్ 28న విడుదలైన ఈ నిర్ణయం ప్రకారం ఇకపై కాల్ చేసిన వారి పేరు నంబర్‌తో పాటు రిసీవ్ చేసుకొనే వ్యక్తికి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సేవ అమలుకు సంబంధించిన చర్చలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. సేవ సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు ఇవ్వాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం 2022 మార్చిలో ట్రాయ్‌ను సంప్రదించింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరిలో ట్రాయ్ తన తొలి సిఫార్సులను సమర్పించగా.. 2025 సెప్టెంబరులో ఆని పునఃపరిశీలన కోరింది. ఈ నేపథ్యంలో ట్రాయ్ తాజాగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ సూచనలను పరిగణనలోకి తీసుకుని కొన్ని కీలక మార్పులతో తన మునుపటి సిఫార్సులను పునరుద్ధరించింది. ఈ సేవ ప్రధానంగా మోసపూరిత, స్పామ్ కాల్స్‌ను అరికట్టడమే లక్ష్యంగా దశలవారీగా ప్రవేశపెట్టబడుతుంది. ఇది అన్ని వినియోగదారులకూ డీఫాల్ట్‌గా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, అవసరమైతే ఆప్షన్‌లా డిసేబుల్ చేసుకునే అవకాశం ఉ ంటుంది. వినియోగదారుల పేర్లు ఐజఖ ధృవీకరించిన వివరాల ఆధారంగా చూపిస్తాయి. లైసెన్సింగ్ నియమాల్లో కాలింగ్ లైన్ ఐడెంటిఫికేషన్ నిర్వచనాన్ని విస్తరించి.. కాలింగ్ నేమ్ ను కూడా చేర్చనున్నారు. గోప్యత రక్షణలో భాగంగా.. అఒఐకీ ఎంచుకున్న వినియోగదారుల పేర్లు మాత్రం ప్రదర్శించబడవు. వ్యాపార వినియోగదారులు తమ ట్రేడ్ నేమ్ లేదా ట్రేడ్‌మార్క్‌ను కాలర్ ఐడెంటిటీగా చూపించుకునే వీలు ఉంటుంది. కానీ, అది ప్రభుత్వ ధృవీకరణ పక్రియకు లోబడి ఉంటుంది.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు

**15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు**

**అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్**

**కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు**

**ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం**

**మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్**

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి):

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్%౦% మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్%౦%మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే




అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు. పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉ ందని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టల షోరూమ్‌లో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

కపిల ట్రస్సెస్ షోరూమ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో క్షణాల్లోనే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో, బట్టల దుకాణంతో పాటు వినాయక ఎంటర్‌ప్రైజెస్, ఫోటోగ్రఫి షాపు, కెనాన్ ఫోటోగ్రఫి దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా కపిల దుకాణం యాజమాన్యానికి భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులు

మొదటిపేజీ తరువాయి..

**సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..**

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి

మొదటిపేజీ తరువాయి..

అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోయాయి.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉ న్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని... లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజలు నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

మొదటిపేజీ తరువాయి..

ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, విదర్భ ప్రాంతాలకు తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే కొన్ని గంటల్లో ఏపీ,తెలంగాణ, విదర్భ, మరాఠవాడలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానంతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి,



కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లాలకు ఈప్రమాదం పొంచివుంది. మరాఠవాడా సమీప ప్రాంతాలైన నాందేడ్, హింగోలి, పర్బణీ. విదర్భ ప్రాంతం కూడా ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలో ఉన్నాయి. బుల్దానా, అకోలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్‌పూర్ జిల్లాలకు ఎ÷-లాష్ ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయి. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లవద్దని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని సూచించింది. రైతులు పంటలు, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతావరణ శాఖ పేర్కొంది.



# అజారుద్దీన్‌కు మంత్రి పదవి

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజారుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బీసీ రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినెట్‌లో బీసీల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్టు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజారుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బీసీ సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్టు కానుంది.

## సీఎం, పీఎం సీటు ఖాళీగా లేదు

మొదటిపేజీ తరువాయి..

మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ ని ప్రధానిని చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు.

## నవీన్ యాదవ్ బెదిరింపులు సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి..

అంటున్నాడు నవీన్ యాదవ్. నేను ఓపెన్‌గా అడుగుతున్నా.. జూబ్లీహిల్స్ నీ అయ్యా జాగీరా..? పోలీసులు ఎక్కడ పోయారు. సుమోటో కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు. నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. పోలీసులు నవీన్ యాదవ్‌కు సపోర్టు చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.ఎన్నికలకు ముందు, అసెంబ్లీకి పోకముందే ఇంత రౌడీయిజం చేస్తున్నారు. వీళ్ల పహిల్వాన్‌లు బస్తీల్లోకి వచ్చి అరాచకం చేస్తారు. ఇక్కడ సీసీ కెమెరాలు పెట్టండి.. గుండాయిజం పెరుగుతుందని ఓ మహిళ ఆందోళన వ్యక్తం చేసింది. కేసీఆర్ అధికారంలో నుంచి పోయినప్పటి నుంచి బస్తీల్లో గుండాయిజం పెరిగిందని ఆమె చెప్పారు. మరి ముఖ్యంగా మహిళలు అభద్రతాభావంతో ఉన్నారు. గుండాగిరి, దౌర్జన్యం పోవాలంటే కారు గుర్తుకు ఓటేయాలి అని ఆర్ఎస్పీ పిలుపునిచ్చారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967